
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 79 | ది.30-5-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


## ఏపీ పోలీస్ అలర్ట్

● మందుబాబులకు ఝలక్ ● 3, 4, 5 తేదీల్లో మద్యం నిషేధం



**అమరావతి,మే 29 (వార్తాప్రభ) :** కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని డీజీపీ హరీశ్ గుప్తా వెల్లడించారు. జూన్ 3, 4, 5 తేదీల్లో మద్యం అమ్మకాల ను నిషేధించాలని అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని హొటల్స్, లాడ్జీలలో తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలనూ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఏపీ ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ సిద్ధం

# వార్ ఒన్ సైడ్..!!




ఏపీలో అధికారం దక్కేదెవరికి. జగన్ మరోసారి సీఎంగా కొనసాగుతారా. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తుందా. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఈ చర్చ ఆసక్తి కరంగా మారుతోంది. హెూరా హెూరీ పోరు సాగటం.. గెలుపు పై ప్రధాన పార్టీలు ధీమా వ్యక్తం చేస్తుండటంతో అంచనాల పై స్పష్టత రావటం లేదు. ఈ క్రమంలోనే జూన్ 1న సర్వే సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ వెల్లడించేందుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఏపీలో అధికారం ఎవరి వైపు ఉందనే అంచనాకు వచ్చాయి.

**విజయవాడ, మే 29 (వార్తాప్రభ) :** ఫలితాల పై ఉత్కంఠ ఏపీలో ఎన్నికల ఫలితం పై గతంలో ఎన్నడూ లేని విధంగా ఉత్కంఠ కొనసాగుతోంది. టీడీపీ కూటమి, వైసీపీ మధ్య హెూరా హెూరీ పోరు సాగింది. పోలింగ్ సరళి పైన రెండు వైపులా క్షేత్ర స్థాయి నుంచి పూర్తి స్థాయి లో సమీక్షజరిగింది. ఇప్పటికే పార్టీలు తమ అభ్యర్థులు గెలుపు, ఓటముల పైన ఒక అంచనాకు వచ్చారు. సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు పోలింగ్ జరిగిన నాడే కొన్ని ప్రముఖ సర్వే సంస్థలతో ఎగ్జిట్ పోల్స్ చేయించారు. ఓటింగ్ సరళి పైన ఒక స్పష్టత కు వచ్చారు. పలు సంస్థలు ఇచ్చిన నివేదికలను క్రోడీకరించి పూర్తి స్పష్టత తెచ్చుకున్నారు. ఆ తరువాత జగన్ ఐప్యాక్ సంస్థ సమావేశంలో తమకు 2019 కంటే ఎక్కువ సీట్లు వస్తాయంటూ ధీమా వ్యక్తం చేసారు. గెలుపు పై పార్టీల ధీమా జగన్ కు ఐప్యాక్ తో పాటుగా నిఘా, తమ సొంత మీడియా సంస్థ, మరో మూడు సర్వే ఏజెన్సీల నివేదికల ఆధారంగా పోలింగ్ కేంద్రాల నుంచి తెప్పించుకున్న లెక్కల పైన పూర్తిగా కసరత్తు చేసిన తరువాతనే జగన్ ఈ ప్రకటన చేసారని పార్టీ నేతలు చెబుతున్నారు. అదే సమయంలో టీడీపీ నుంచి గెలుపు ఖాయమని చెబుతున్నా..తమ పార్టీ ఎన్ని సీట్లు గెలుస్తుందనేది ఆ పార్టీ ముఖ్యులు చెప్పటం లేదు. అయితే, మహిళా ఓట్ బ్యాంక్... పెరిగిన రెండు శాతం ఓటింగ్ లో ఎక్కువగా గ్రామీణ స్థాయిలో పెరుగుదుల కనిపిస్తుండటంతో వైసీపీ నేతల్లో ధీమా కనిపిస్తోంది.అదే సమయంలో ప్రభుత్వం పైన ఉన్న వ్యతిరేకత..పలు వర్గాల్లో ఉన్నఆగ్రహం పూర్తిగా తమకు అనుకూల ఓటుగా మారిందనేది టీడీపీ కూటమి నేతల విశ్లేషణ. ఎగ్జిట్ పోల్స్ సిద్ధం ఇక, తెలుగు రాష్ట్రాలు కేంద్రంగా పని చేసే ఎనిమిది ప్రధాన సర్వే సంస్థలు ఫలితం పైన ఇప్పటికే ఒక అంచనాకు వచ్చాయి. అయితే..ఈ సారి ఏపీలో ఎగ్జిట్ పోల్స్ సర్వే సంస్థల సమర్ధతకు పరీక్షగా నిలుస్తున్నాయి. ఓటరు పల్స్ తెలుసకోవటం కష్టంగా మారిందని సర్వే సంస్థల ప్రతినిధుల సమాచారం. అయితే, ప్రతీ ఎన్నికల్లో వాస్తవ లెక్కలు అందించే సంస్థలుగా గుర్తింపు పొందిన ప్రముఖమైన రెండు సంస్థలు మాత్రం ఏపీలో వార్ ఒన సైడ్ గానే జరిగిందని నిర్దారణకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. కొన్ని సంస్థలు తమ విశ్వసనీయతను కాపాడుకొనేందుకు హెూరా హెూరీ పోరుగా ఎగ్జిట్ పోల్స్ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నాయి. దీంతో..పార్టీల ముఖ్యులకు ఎన్నికల ఫలితం పై స్పష్టత వచ్చినా..అసలు ఫలితం ముందు వచ్చే ఎగ్జిట్ పోల్స్ పైన సామాన్యుల్లో మరింత ఉత్కంఠ పెరుగుతోంది.

## ఏపీలో కాకరేపుతున్న పోస్టల్ పంచాయితీ

### అర్ధరాత్రి తర్వాతే మొత్తం ఫలితాలు!




**విజయవాడ, మే 29 (వార్తాప్రభ) :** ప్రతి పోస్టల్ బ్యాలెట్‌పై ఆర్వోలు సంతకం చేయాల్సి ఉండగా, కొందరు చేయలేదు. దీంతో ఆర్వో సంతకం లేకపోయినా, ఆర్వో సీల్ లేకపోయినా వాటిని కూడా లెక్కించాలని కోరుతూ ఎన్డీఏ నేతలు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఈసీ.. ఆర్వో సంతకం, సీల్ లేని వాటిని కూడా లెక్కించాలని ఆదేశాలిచ్చింది.

**వైసీపీ అభ్యంతరం..** పోస్టల్ బ్యాలెట్‌ను తిరస్కరించాల్సిన పరిస్థితి వస్తే లోపలి కవర్ తెరవకుండా తిరస్కరించాలని, అది కూడా ఫారం–13ఏలోని డిక్లరేషన్, ఫారం–13సీ లోని కవర్ బీ లోపల కనిపించని పక్షంలో తిరస్కరించవచ్చంటూ ఈసీ సూచించింది. అలాగే డిక్లరేషన్‌పై ఓటర్లు సక్రమంగా సంతకం చేయకపోయినా, లోపభూయిష్టంగా ఉన్నా తిరస్కరించవచ్చని తెలిపింది. అంతేతప్ప ఆర్వో సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈసీ నిర్ణయంపై అధికార వైసీపీ నేతలు తీవ్ర అభ్యంతరం చెబుతున్నారు. ఎన్డీఏ నేతల విజ్ఞప్తి తర్వాత ఈసీ నిబంధనలు మార్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపుపై ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇచ్చిన ప్రత్యేక గైడ్ లైన్స్‌పై అభ్యంతరం తెలిపారు.

**ఎక్కడా లేనిది ఇక్కడే ఎందుకు?..** గెజిటెడ్ అధికారం సంతకం పెట్టి స్టాంప్ వేయాలని గతంలో చెప్పారని, ఇప్పుడు కొత్తగా స్టాంప్ వేయకపోయినా సరే ఆమోదించాలని ఎలా చెబుతారని మాజీ మంత్రి పేర్ని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేనిది ఇక్కడే ఎందుకు తీసుకొచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈసీ ఇచ్చిన ఆదేశాలు గొడవలకు దారి తీసే అవకాశం ఉందని, ఈ నిబంధనలపై పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌లో లేని సడలింపులతో కూడిన మార్గదర్శకాలు జారీ చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైసీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఇక కౌంటింగ్ కేంద్రాల్లో అధికార ప్రతిపక్షాల మధ్య ఎన్ని యుద్ధాలు చూడాల్సి ఉంటుంది. అభ్యంతరాలతో ఓట్ల లెక్కింపు అంత సులువుగా, వేగంగా జరగదనే వాదన వినిపిస్తోంది.

**ఓట్ల లెక్కింపు చుక్కలే..!** సాధారణంగా ఓట్ల లెక్కింపు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ పూర్తయిన తరువాత ఈవీఎం కంట్రోల్ యూనిట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, కంట్రోల్ యూనిట్ లెక్కింపునకు 30 నిమిషాల సమయం ఉంటుంది. పోస్టల్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను వేర్వేరుగా లెక్కించినా ఫలితాలు లెక్కింపు వేగంగా చేపట్టడం అంత సులువు కాదు. అధికారుల లెక్కల ప్రకారం ఈవీఎంలు ఒక్కో రౌండు లెక్కించడానికి సగటున 25 నిమషాల సమయం పట్టవచ్చు. కొన్ని రౌండ్లు 25 నిమిషాలలోపే పూ-ర్తయ్యే అవకాశం ఉంది.

**అర్ధరాత్రి దాటాకే క్లారిటీ..** ఒక్కో నియోజకవర్గం ఈవీఎంల లెక్కింపునకు 8 నుంచి 10 గంటల సమయం పడుతుంది. మధ్యాహ్నం భోజన విరామం ఒక గంట సమయం తీసివేస్తే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు కంట్రోల్ యూనిట్ల లెక్కింపు జరుగుతుంది. బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు మ-రో రెండు నుంచి మూడు గంటలు సమయం పడితే రాత్రి 11 గంటలకు కూడా లెక్కింపు పూర్తయ్యే అవకాశాలు లేవు. కొన్ని నియోజకవర్గాల్లో హెూరాహెూరీ పోటీ ఉండే అవకాశం ఉండడంతో వాటిలో చివరి రౌండు ముగిసే వరకు ఫలితం తేలని పరిస్థితి ఉంటుంది. కౌంటింగ్ ప్రక్రియ అంతా పూర్తి చేసి తుది ఫలితాలు రావడానికి అర్ధరాత్రి అయ్యే అవకాశం ఉంది.

**ఆర్వోలదే బాధ్యత..** పోస్టల్ బ్యాలెట్లు చెల్లకపోతే ఆ బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ (కేఆర్సీ) అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లు చెల్లకపోవడం ఎన్నికల ప్రక్రియలో లోపంగా పరిగణించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. గంటల తరబడి క్యూలైన్లో నిలబడి ఉద్యోగులు బాధ్యతగా ఓటు వేశారని, ఆ ఓటు చెల్లదంటే ఆ బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సరళతరం చేయాల్సిన అవసరం ఉందని సూర్యనారాయణ డిమాండ్ చేశారు.

> ఆంధ్రప్రదేశ్‌లో పెరిగిన బ్యాలెట్ ఓట్లు అనేక వివాదాలకు కారణమవుతున్నాయి. అదే టైంలో లెక్కింపుపై కూడా ప్రభావం చూపబోతున్నాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత పూర్తి ఫలితాలు వచ్చే ఛాన్స్. ఆంధ్రప్రదేశ్‌లో పోస్టల్ బ్యాలెట్ల వివాదం నానాటికి ముదురుతోంది. రాష్ట్రంలో తొలిసారిగా భారీ సంఖ్యలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగింది. ఎన్నికల సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులకు కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడంతో బ్యాలెట్ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఐదున్నర లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సమాచారం.

## జూన్ 4న ఓట్ల లెక్కింపుకు ప్రధాన ఏర్పాట్లు అన్నీ పూర్తి

● రాత్రి 8-9 గంటల మధ్య అన్ని నియోజక వర్గాల తుది ఫలితాలను ప్రకటిస్తాం

● సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ కు తెలిపిన సీఈఓ మీనా




**అమరావతి,మే 29 (వార్తాప్రభ) :** వచ్చే నెల 4 న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ప్రధాన ఏర్పాట్లు అన్నీ పూర్తి చేయడం జరిగిందని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ కు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. బుధవారం న్యూ ఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో ఓట్ల లెక్కింపు కు నియోజక వర్గాల నుంచి వారీగా చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓట్ల లెక్కింపుకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, సత్వరమే ఫలితాల ప్రకటనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 175 శాసన సభా నియోజకవర్గాల్లో 111 నియోజక వర్గాల్లో 20 రౌండ్ల లోపు, 61 నియోజకవర్గాల్లో 21 నుండి 24 రౌండ్ల లోపు మిగిలిన మూడు నియోజకవర్గాల్లో 25 రౌండ్లకు పైబడి ఓట్ల లెక్కింపు కార్యక్రమం కొనసాగేలా ప్రణాళిక సిద్దం చేసుకోవడం జరిగిందన్నారు. 111 నియోజక వర్గాల్లో మద్యాహ్నం 2.00 గంటల్లోపు, 61 నియోజక వర్గాల్లో సాయంత్రం 4.00 గంటల్లోపు మరియు మిగిలిన 3 నియోజక వర్గాల్లో సాయంత్రం 6.00 గంటల్లోపు ఓట్ల లెక్కింపు పూర్తి అవుతుందనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపుకై టేబుళ్లను పెంచి సకాలంలో వాటి లెక్కింపును కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఏది ఏమైనా రాత్రి 8%-%9 గంటల మధ్య అన్ని నియోజక వర్గాల తుది ఫలితాలు ప్రకటించే విధంగా ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదనే విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల తదుపరి కొన్ని జిల్లాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడం ఎంతో దురదృష్టకరమని, ఓట్ల లెక్కింపు రోజు ఆయా జిల్లాలో ఎటు వంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేయడం జరుగుచున్నదని, 144 సెక్షన్ అమలుతో పాటు సీనియర్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లాలో డిజీపీతో పాటు తాను స్వయంగా పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించడం జరిగిందని, అధికారులతో సమీక్షి నిర్వహించి వారిని అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రాంతాల వారీగా పలు జిల్లాలో తాను పర్యటిస్తూ ఓట్ల లెక్కింపుకు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించడం జరుగుచున్నదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంపై స్టేట్ పోలీస్ నోడల్ ఆఫీసర్, అడిషనల్ డీజీ ఎస్. బాగ్చీ మాట్లాడుతూ జూన్ 4 న జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో ఎటు వంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా తగు చర్యలు తీసుకునే విధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలను, సీపీ లను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సమర్థవంతమైన సీఈఓ ముఖేష్ కుమార్ మీనా ఉన్నారని, ఆయన నేతృత్వంలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అన్ని నియోజక వర్గాల ఆర్వోలు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, సీపీలకు సూచించారు. ఓట్ల లెక్కింపు రోజు ఎటువంటి జాప్యానికి అవకాశం

## శంషాబాద్ విమానాశ్రయంలో చంద్రబాబుకు ఘన స్వాగతం

● విశ్రాంతి కోసం ఈనెల 19న విదేశాలకు వెళ్లిన టీడీపీ అధినేత ● విదేశీ పర్యటన ముగించుకుని బుధవారం ఉదయం స్వదేశానికి వచ్చిన చంద్రబాబు ● శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న బాబు



**హైదరాబాద్,మే 29 (వార్తాప్రభ) :** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటన ముగించుకుని బుధవారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం అమెరికా వెళ్లిన చంద్రబాబు దాదాపు పది రోజుల పాటు అక్కడే గడిపారు. చంద్రబాబు రాక నేపథ్యంలో పార్టీ నేతలు పెద్ద ఎత్తున శంషాబాద్ ఎయిర్ పోర్టులో చేరుకుని ఘనంగా స్వాగతం పలికారు. కాగా, విశ్రాంతి కోసం ఈనెల 19న విదేశాలకు వెళ్లిన విషయం తెలిసిందే. ఇక కౌటింగ్ సమయం దగ్గర పడుతుడంటంతో వీదేశీ పర్యటనలో ఉన్ననేతలు స్వదేశానికి పయనమయ్యారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు, ఆయన భార్య భువనేశ్వరి విదేశీ పర్యటన ముగించుకుని శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయంలో టీడీపీ నాయకులు చంద్రబాబుకు స్వాగతం పలికారు.

## ఒరిస్సాలో ప్రచారానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

● రాహుల్ గాంధీతో కలిసి ఎన్నికల ప్రచారం



**హైదరాబాద్,మే 29 (వార్తాప్రభ) :** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఒరిస్సాలో ఎన్నికల ప్రచారం నిర్వహించ నున్నారు. బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి భువనేశ్వర్ కి చేరుకుంటారు. గురువారం ఉదయం భువనేశ్వర్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి భద్రలోక్ పార్లమెంట్ నియోజ కవర్గం లో యువ నేత రాహుల్ గాంధీ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. గత వారం రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్ కోట్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ప్రచారం నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశమయ్యారు. తుది దశకు చేరుకున్న రాష్ట్ర గీతంపై సమీక్ష చేశారు. పంజాబ్ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి ముందు ఒరిస్సా, కేరళ రాష్ట్రాల్లోను డిప్యూటీ సీఎం భట్టి ప్రచారం నిర్వహించారు. ఓవైపు ప్రచారం నిర్వహిస్తూనే మరో వైపు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేల భారీ సభలను సమన్వయం చేస్తున్నారు. ఆ రాష్ట్రాల్లో స్థానిక నేతలతో కలిసి మీడియా సమావేశాలు నిర్వహించారు. పార్టీ సోషల్ మీడియా విభాగాలు పనిచేయవలసిన తీరు పైన పార్టీ శ్రేణులను ఆయన సమాయత్తం చేశారు.

## మే నెల భద్రతా పెన్షన్ల సొమ్ము విడుదల

● 65,30,808 మంది పెన్షనర్లకు పంపిణీ చేసేందుకు రూ.1939.35 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం ● జూన్ 1న ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి) ద్వారా 47,74,733 పెన్షన్లు (73.11%), 1 జూన్ నుండి 5 జూన్ వరకు డోర్-టు-డోర్ ద్వారా 17,56,105 పెన్షన్లు (26.89%) పంపిణీ ● ఎన్నికల నియమావళిని పాటిస్తూ పెన్షనర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా పెన్షన్ పంపిణీ చేయాలని కలెక్టర్లకు ఆదేశం ● పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్



**విజయవాడ,మే 29 (వార్తాప్రభ) :** మే నెల భద్రతా పెన్షన్లకు సంబంధించిన మొత్తం రూ.1939.35 కోట్లు విడుదల చేసినట్లు పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ బుధవారం ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ పెన్షనర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆయన ఆదేశించారు.. మే నెలకు సంబంధించి 65,30,808 పెన్షన్లలో 47,74,733 పెన్షన్లు (73.11%) ప్రత్యక్ష నగదు బదిలీ పద్ధతి ద్వారా మరియు 17,56,105 పెన్షన్లు (26.89%) డోర్-టు-డోర్ పంపిణీ పద్ధతి ద్వారా చెల్లించబడతాయని ఆయన తెలిపారు. పెన్షన్‌దారుల బ్యాంక్ ఖాతాల్లోకి జూన్ 1, 2024 న నేరుగా ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా సొమ్ము జమ చేయబడుతుందన్నారు. ఇంటి వద్ద పెన్షన్ అందజేసేలా పంచాయతీ కార్యదర్శులు/వార్డు పరిపాలనా కార్యదర్శులు సంబంధిత బ్యాంకు శాఖల నుండి మే 31, 2024న పెన్షన్ నగదును డ్రా చేసి, పెన్షన్లను పంపిణీ ప్రక్రియను నిర్వహిస్తున్న ఇతర గ్రామ/వార్డు కార్యాలయ సిబ్బందికి అప్పగించాలని ఆయన ఆదేశించారు. సదరు సిబ్బంది 1 జూన్ నుండి 5 జూన్, 2024 వరకు డోర్-టు-డోర్ పంపిణీ చేయాలని శ్రీ శశిభూషణ్ కుమార్ సూచించారు. ఏప్రిల్ 28, 2024న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మెమో నం. 2391982/RD.I/A%1/2024 ద్వారా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల నియమావళిని పాటిస్తూ, పెన్షన్‌దారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ పంపిణీ సజావుగా నిర్వహించాలని కలెక్టర్లకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు.

## జూన్ 1వ తేదీన ఆఖరిగా 7వ విడత ఎన్నికలు

● జూన్ 1 సాయంత్రం ఎగ్జిట్ ఫలితాలు విడుదల

● జూన్ 4న ఇంతవరకు 7 విడతల్లో జరిగిన ఎన్నికల ఫలితాలు



**అమరావతి,మే 29 (వార్తాప్రభ) :** నాలుగో విడతలోనే అత్యధిక పోలింగ్ జరిగిందని, ఇప్పటివరకు జరిగిన ఆరు విడతల ఎన్నికల్లో నాలుగో విడతలోనే అత్యధికంగా 69.16 శాతం పోలింగ్ నమోదైనట్లు ఈసీ వెల్లడించింది. అత్యల్పంగా ఐదో విడతలో 62.20 శాతం ఓటింగ్ జరిగినట్లు పేర్కొంది. మొత్తం 543 లోక్సభ స్థానాల కు గానూ ఇప్పటివరకు 486 స్థానాలకు పోలింగ్ జరగగా, మిగిలిన 57 స్థానాలకు జూన్ 1న ఎన్నికలు జరగనుంది. తెలుగు రాష్ట్రాల్లో నాలుగో విడతలో పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడనున్నాయి.

## వార్తాప్రభ - పంచాంగం

గురువారము, మే 30, 2024



**రాహుకాలం** - 13:52 నుండి 15:30 వరకు

**యమగండం** - 05:41 నుండి 07:19 వరకు

**అమృత ఘడియలు** - 23:25 నుండి 00:56, మే 31 వరకు

**దుర్ముహూర్తం** - 10:03 నుండి 10:55 వరకు, 15:17 నుండి 16:09 వరకు

**తిథి** - సప్తమి 11:44 వరకు

**నక్షత్రం** - ధనిష్ఠ 07:31 వరకు

## వార్తాప్రభ - రాశిఫలాలు




ఈరోజు ఇంద్ర యోగం, ఉత్తరాషాఢ, శ్రావణ నక్షత్రాల ప్రభావంతో మిధునం, కన్యతో సహా ఈ రాశులకు అద్భుతమైన ప్రయోజనాలు కలగనున్నాయి. ఈ నేపథ్యంలో మిగిలిన రాశుల వారికి ఎలాంటి ఫలితాలొచ్చాయంటే...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తొందరపాటు పనులకు దూరంగా ఉండాలి. మీ సంబంధాలలో ఏవైనా విభేదాలు ఉంటే, అది కూడా ఈరోజు పరిష్కరించబడుతుంది. మీ సన్నిహితుల మాటలకు ప్రభావితమై మీరు ఏ పని చేయకుండా ఉండాల్సి ఉంటుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు చాలా మంచిగా ఉంటుంది. కొన్ని కొత్త విజయాలు సాధించిన తర్వాత మీ మనస్సు సంతోషంగా ఉంటుంది. మీ ఆదాయ మరియు వ్యయాల మధ్య సమతుల్యతను కాపాడుకుంటే, అది మీకు మంచిది. లేకుంటే సమస్యలు తలెత్తొచ్చు. మీరు కొందరు కొత్త వ్యక్తులను కలుసుకోవడంలో విజయం సాధిస్తారు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో కీర్తి, ప్రతిష్టలు పెరుగుతాయి. మీరు కొందరు పూర్వీకుల ఆస్తిని పొందిన తర్వాత సంతోషంగా ఉంటారు. మీరు కొన్ని కొత్త ఆదాయ వనరులను కూడా పొందే అవకాశం ఉంది. మీరు పిల్లల వైపు నుండి కొన్ని ప్రోత్సాహకరమైన వార్తలు వింటారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు దూర ప్రయాణాలకు వెళ్లేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమై పేరు ప్రఖ్యాతులు సంపాదించడానికి ఈరోజు మీకు ఉపయోగపడుతుంది. మీరు కొంతమంది అపరిచితులను కలుస్తారు. అదృష్టం సహాయంతో, మీ పనిలో పురోగతి సాధిస్తారు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మిశ్రమ ఫలితాలొస్తాయి. మీరు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండండి, లేకుంటే మీరు పెద్ద నష్టాన్ని చవిచూడొచ్చు. మతపరమైన కార్యకలాపాలపై మీ ఆసక్తి కూడా పెరుగుతుంది. ఏ పనిలోనైనా వినయాన్ని కాపాడుతుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు భాగస్వామ్యంతో కొన్ని పనులు చేయాలి. మీ విశ్వసనీయత, గౌరవం పెరగడం వల్ల, మీ మనస్సు సంతోషంగా ఉంటుంది. ఉద్యోగులు కార్యాలయంలో తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తారు.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు లావాదేవీలలో జాగ్రత్తగా ఉండాలి. మీరు ఎవరి నుండి అయినా డబ్బు తీసుకోకుండా ఉండాలి. లేకపోతే మీరు సమస్యలను ఎదుర్కోవచ్చు. డబ్బుకు సంబంధించిన విషయాల్లో అజాగ్రత్తగా ఉంటే తర్వాత పశ్చాత్తాపపడాల్సి వస్తుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు పురోగతి లభిస్తుంది. మీరు పెద్దల మాటలను పూర్తిగా గౌరవిస్తారు. కొన్ని ఆధునిక విషయాలపై మీ ఆసక్తి పెరుగుతుంది. ప్రయాణంలో మీరు కొన్ని ముఖ్యమైన సమాచారాన్ని పొందొచ్చు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు పనిలో చాలా ఉత్సాహంగా ఉంటుంది. మీరు చాలా మంచి ఫలితాలను పొందుతారు. భూమి లేదా వాహనానికి సంబంధించిన విషయంలో మీరు విజయం సాధించవచ్చు. కొన్ని భౌతిక వస్తువులు కూడా లభిస్తాయి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సోమరితనాన్ని వదిలిపెట్టి, పనిపై ఎక్కువ ఫోకస్ పెట్టాలి. మీరు ఇతర పనులపై దృష్టి పెట్టకుండా మీ వ్యాపారంపై దృష్టి పెట్టడం మంచిది. ఈరోజు మీ బలం పెరుగుతుంది. మీరు కొన్ని ముఖ్యమైన విషయాలపై ప్రయాణాలకు వెళ్ళవలసి రావొచ్చు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కుటుంబ జీవితంలో సంతోషకరంగా ఉంటుంది. మీ ఆకర్షణను చూసి ప్రజలు ఆశ్చర్యపోతారు. ఈరోజు మీ ఇంటికి అతిథి రాక కారణంగా మీ కుటుంబసభ్యులు బిజీగా ఉంటారు. ఈరోజు మీ సౌకర్యాలు పెరుగుతాయి.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా పనుల్లో విజయం సాధిస్తారు. మీ ఆదాయం పెరుగుతుంది. మీ వ్యక్తిత్వం మరింత మెరుగుపడుతుంది. మీ జీవన ప్రమాణం ఉన్నతంగా ఉంటుంది. మీరు ఆచార వ్యవహారాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తారు.

# అంకుర ఆసుపత్రి లో ఐదేళ్ల బాలుడి కి అరుదైన చికిత్స



**తిరుపతి,మే 29 (వార్తాప్రభ) :** స్థానిక రేణిగుంట రోడ్డు లోని అంకుర హాస్పిటల్ నందు కాళహస్తి కి చెందిన కానిస్టేబుల్ దంపతుల ఐదేళ్ల బాలుడు గివిలియన్ – బార్ రే సిండ్రోమ్ జిపిఎస్ వ్యాధితో చికిత్స కోసం వచ్చి అనంతరం తాము అందించిన మెరుగైన వైద్యంతో కోలుకొని నడుస్తూ అద్భుతమైన పురోగతిని బాలుడు ప్రదర్శించాడని అంకుర ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వంశీకృష్ణ మీడియాకు తెలియజేశారు. బుధవారం మీడియా ముందు బాలుడి తల్లిదండ్రులు మరియు పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ డాక్టర్లు రవిచంద్ర , దినేష్ రెడ్డి , పృధ్వి , పార్ధసారథి పీడియాట్రిక్ ఇంటెన్సివిస్టుల మాట్లాడుతూ మల్టీ డిస్సిప్లినరీ మొత్తం కలిసి ఈ అరుదైన చికిత్స అందించామని తెలియజేశారు. ఏప్రిల్ చివర్లో చేరిన బాలుడు కి శ్వాస , ఆక్సిజన్ థెరపీ తో ఏడు రోజులు పాటు మెకానికల్ వెంటిలేషన్ ద్వారా వైద్యం అందించామన్నారు. రెండు వారాల సమగ్ర సంరక్షణ తర్వాత బాలుడిని డిశ్చార్జ్ చేసామన్నారు. ఆసుపత్రిలో చేరినరోజు నడవలేని బాలుడు నేడు అవలీలగా నడుస్తూ చలాకీగా ఉన్నాడని తెలియజేశారు. ఇది అంకుర వైద్యులు , సిబ్బంది కృషి అని తెలియజేశారు.

# విజయవాడలో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన గంజాయి బ్యాచ్

**విజయవాడ,మే 29 (వార్తాప్రభ) :** నగరంలో మరోసారి గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. విధి నిర్వహణలో ఉన్న విజయవాడ గవర్నర్‌పేట డిపో–1కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ సీహెచ్ ఎస్ రావుపై అల్లరి మూకలు దాడి చేశారు. మంగళవారం అర్ధరాత్రి వరంగల్ నుంచి కార్గో వాహనం నడుపుతూ విజయవాడ వస్తుండగా.. ఇబ్రహీంపట్నం కూడలి దాటాక దాడి జరిగింది. ఆర్టీసీ కార్గో వాహనాన్ని వెంబడించి, కారు అడ్డంపెట్టి డ్రైవర్‌పై రౌడీ మూకలు విచక్షణా రహితంగా దాడి చేశారు. పదునైన ఆయుధంతో తలపై పొడిచారు. దాడిలో డ్రైవర్ తల, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని తొలుత విద్యాధరపురంలోని ఆర్టీసీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇబ్రహీంపట్నం కూడలి వద్ద గంజాయి బ్యాచ్ ఇటీవలే పలువురిపై దాడికి పాల్పడినట్టు స్థానికులు చెబుతున్నారు.

# విభజన చట్టం అంశాల్లో 90% అమలు కాలేదు

● ఆస్తుల విభజనకు తెలంగాణ అడ్డుపడుతుంది ● రూ .6755 కోట్ల విద్యుత్ బకాయిలు తెలంగాణ ఇంకా చెల్లించలేదు

● హైదరాబాదును మరో 10 ఏళ్లపాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలి ● రాష్ట్రపతికి ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ లేఖ

**విశాఖపట్నం,మే 29 (వార్తాప్రభ) :** రాష్ట్ర విభజన చట్టంలోని అంశాల్లో ఇంకా 90 శాతం అమలు కాలేదని అందువల్ల హైదరాబాదును మరో 10 ఏళ్లపాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కోరుతూ ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వివిఆర్ కృష్ణంరాజు రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముకు ఒక లేఖ రాశారు. ఆయన నేడు ఇక్కడ పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విభజన చట్టం అమలు కాకుండా తెలంగాణ అడుగడుగునా అడ్డ పడుతోందన్నారు. షెడ్యూల్ తొమ్మిది, పది లో పేర్కొన్న 196 ఆస్తులు విభజన జరగకుండా తెలంగాణ మోకాలిడితోందని ఆయన ఆరోపించారు. ఈ ఆస్తుల విలువ ప్రస్తుతం రూ .4 లక్షల కోట్ల వరకు ఉంటుందన్నారు . 2014– 17 మధ్య ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు కోట్లాది యూనిట్ల విద్యుత్ను సరఫరా చేసిందని దీనికి సంబంధించిన చార్జీలతో పాటు ఆలస్యం చేసినందుకు పరిహారంగా మొత్తం రూ .6755 కోట్లు ఆంధ్రప్రదేశ్ కు చెల్లించాలని కేంద్రం ఆదేశించినప్పటికీ తెలంగాణ ఖాతరు చేయలేదన్నారు. దీనిపై కోర్టుకెళ్లిన తెలంగాణ అక్కడ కూడా కేసు ముందుకు సాగకుండా అడ్డుపడుతుందన్నారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గుర్తిస్తూ కేంద్రం ఇప్పటివరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయలేదని , మూడు రాజధానులకు కోర్టు అభ్యంతరాలు తెలిపిందని కృష్ణంరాజు గుర్తు చేశారు. జూన్ రెండు తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రంగా మారబోతుందని అందువల్ల హైదరాబాదును మరో 10 ఏళ్లపాటు ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సామాజికవేత్త సన్మూర్తి, ఎన్రిచ్ సంస్థ నిర్వాహకులు తిలక్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు




# పకడ్బందీగా 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు - డాక్టర్ మొర్రి పిచ్చయ్య



**గిద్దలూరు,మే 29 (వార్తాప్రభ) :** గిద్దలూరు టౌన్ లోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన 10 వ తరగతి సప్లిమెంటరీ పరీక్షా కేంద్రంలో బుధవారం భౌతిక శాస్త్రం పరీక్షకు 76 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 36 మంది హాజరైనారు, 40 మంది విద్యార్థులు గైహాజరైనారని డిపార్ట్మెంటల్ ఆఫీసర్ డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలియజేశారు. విద్యార్థులను పరీక్ష కేంద్రం వెలుపలనే క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి పంపించారు. పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన గిద్దలూరు మండల విద్యాశాఖాధికారి–2 జింకా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా, పకడ్బందీగా నిర్వహించడానికి ఇన్విజిలేటర్లు సమర్థవంతంగా విధి నిర్వహణ చేస్తున్నరన్నారు. పరీక్ష కేంద్రం బయట పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. సెంటర్ నందు రిజిస్టర్ల మెయింటెనెన్స్ సక్రమంగా నిర్వహిస్తున్నామని చీఫ్ టీ. శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# ఈసీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

● తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ నబి



**విస్సన్నపేట,మే 29 (వార్తాప్రభ) :** ఎన్నికల కమిషన్ ఆదేశాలకు లోబడి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని తిరు వూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ నబీ విస్సన్నపేట పోలీస్ స్టేషన్ నందు జరిగిన అఖిలపక్ష (రాజకీయ పార్టీల )సమావేశంలో సూచించారు. ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు సోదర భావంతో ఎన్నికలు ప్ర శాంతంగా జరిగేందుకు సహకరించి నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాలుగవ తేదీన కౌంటింగ్ ముగిసిన సమయంలో గెలిచినవారు ఓడినవారు ఎలాంటి కోపతాపాలకు తగాదాలకు ఎవరూ ప్రోత్సహించకుండా క్రింది స్థాయి పార్టీ శ్రేణులకు గ్రామ మండల స్థాయి నాయకులు కట్టడి చేయాలన్నారు. డీజేలు బాణసంచాలు కాల్చడం ఊరేగింపులు వంటి కార్యక్రమాలు 4 ,5 తేదీలలో నిర్వహించకూడదని ఈసీ ఆదేశాలు ఉన్నాయన్నారు. మీ నాయకత్వంలో గ్రామస్థాయి మండల స్థాయి నాయకులు సర్ది చెప్పేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు కృషి చేసిన మీరు కౌంటింగ్ సమయంలో కూడా సంపూర్ణంగా స్నేహపూర్వక వాతావరణం మండల పరిధిలో ఉండే విధంగా సహకరించాలని అని చెప్పారు . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల శ్రీనివాసరావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మట్టా వేణు గోపాలరావు మండల జనసేన అధ్యక్షులు యాసీన్ మండల ప్రజా పరిషత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఓలేటి దుర్గారావు, జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు, సిపిఎం జిల్లా నాయకులు జ్ఞానరత్నం నాగరాజు బిజెపి నాయకులు బాబు మారేమండ గ్రామ సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర ,తాత కుంట్ల పి వెంకటేశ్వరరావు, చంద్రుపట్ల బాల కొండయ్య, చంద్రుపట్ల ఎల్టి నాయకులు సూర్య నాయక్, విస్సన్నపేట వైసిపి నాయకులు సాదుపాటి కోటేశ్వరరావు కొండ పర్వ టిడిపి నాయకులు ఆర్పి, జనసేన నాయకులు అడపా శ్రీనివాసరావు నందమూరి వెంకటేశ్వరరావు తెల్లదేవరపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు దారావత్ శ్రీను పలు గ్రామాల రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఎస్ ఐ రామకృష్ణ మాట్లాడుతూ ఎలాంటి కేసులు లేకుండా ఎన్నికలను సజావుగా జరిగేందుకు సహకరించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అని చెప్పారు. కౌంటింగ్ రోజు తరువాత రోజు కూడా ఎలాంటి ఉత్సవాలకు అనుమతులు లేవని ఈసీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంఘటితంగా ముందుకు వెళదామన్నారు.

# విదేశీ విద్య సేవలను వినియోగించుకోండి

● ఆదిత్య విద్యా సంస్థల అధినేత డా.శేషారెడ్డి ● స్కైలార్క్ కార్యాలయం ప్రారంభం






**కాకినాడ,మే 29 (వార్తాప్రభ) :** విదేశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు స్కైలార్క్ అందించే సేవలను వినియోగించుకోవాలని కాకినాడ ఆదిత్య విద్యా సంస్థల అధినేత డా. నల్లమిల్లి శేషారెడ్డి సూచించారు బుధవారం కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద స్కైలార్క్ కార్యాలయాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ కాకినాడ పరిసర ప్రాంతంలో ఉన్న విద్యార్థులు విదే శీ విద్యను అభ్యసించే వారికి మెరుగైన విద్యను అందించాలని శేషారెడ్డి సూచించారు. విదేశీ విద్య వల్ల కలిగే ప్రయోజనాలు కూడా వారికి వివరించాలని శేషారెడ్డి సూచించారు. స్కైలార్క్ సంస్థ డైరెక్టర్, ప్రిన్సిపల్ కన్సల్టెంట్ డాక్టర్ సతీష్ రాజ్ కూచిపూడి మాట్లాడుతూ తమ తండ్రి సుమారు 22 ఏళ్ల క్రితం విశాఖలో ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించి సుమారు 12వేల మంది విద్యార్థులను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో చేర్చి వారి ఉన్నత స్థితికి ఎంతో సహకరించామన్నారు. తామే ప్రవేశ పరీక్షల కోచింగ్, (ఐఈఎల్టిఎస్, టోఫెల్, పిటిఈ, జిఆర్ఈ), యూనివర్సిటీ అడ్మిషన్లు, స్కాలర్ షిప్పులు, ఎడ్యుకేషన్ లోన్లు, వీసా, వసతి అలాగే పోస్ట్ డిపార్చర్ సపోర్టుతో సహా ఎండ్ టు ఎండ్ సేవలను అందిస్తున్నామన్నారు. విద్యార్థుల ప్రవర్తన విశ్లేషించి అర్థం చేసుకుని సలహా ఇచ్చి విద్యార్థులను ఉన్నత దశలో తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. విదేశీ విద్యను అభ్యసించే వారికి తమ స్కైలార్క్ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని సతీష్ రాజ్ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీఈవో కె నాగచందన, మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్, బ్రాంచ్ ఇంచార్జ్ ప్రవీణ్, రేవతి, ప్రియాంక, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలువురిని పరామర్శించిన కాగిత



**కృత్తివెన్ను,మే 29 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం అడ్డపర్ర గ్రామ నివాసి అయిన పొత్తుల ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి అయిన విషయం తెలిసినదే. పొత్తుల ప్రశాంత్ తెలుగుదేశం పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని తన వంతు కృషి చేసిన వ్యక్తి. రోడ్డు ప్రమాద విషయం తెలుసుకున్న పెడన నియోజకవర్గం ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ పార్టీ కార్యకర్త అయిన పొత్తుల ప్రశాంత్ ను బుధవారం నాడు పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ప్రశాంత్ కు మరియు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పరు. మరియు సీతనపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన బాలుడు తోట లోకేష్ యొక్క కుటుంబాన్ని కాగిత కృష్ణ ప్రసాద్ పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు . కుమారుని కోల్పోయి,తీవ్రమైన వేదనలోఉన్న తల్లిదండ్రులకు, తమ సానుభూతిని తెలిపిన ఆయన కుటుంబ సభ్యులందరినీ ఓదర్చి మనోధైర్యం చెప్పారు ఈ పరామర్శల్లో భాగంగా కాగిత కృష్ణ ప్రసాద్ తో పాటు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, మరియు జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ 4న ఓట్ల లెక్కింపుకు ప్రధాన ఏర్పాట్లు అన్నీ పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఫలితాల ప్రకటనలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరిత గతిన కచ్చితమైన ఫలితాలను ప్రకటించాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే పీసీ, ఏసీ ఫలితాల ప్రకటనకు సంబంధించిన ఫారం–21 సి మరియు 21ఇ లను అదే రోజు ఫ్లైట్ లో ECI కి పంపాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు సమయంలో అభ్యర్థులు, ఏజెంట్లు ఎటువంటి అవాంతరాలు కలిగించ కుండా ఉండేందుకై ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన మార్గ దర్శకాలపై వారికి పూర్తి స్థాయిలో ముందుగానే అవగాహన కల్పించాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో, స్ట్రాంగ్ రూమ్లలో కూలీల సేవలను వినియోగించుకునే అంశంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులను ఎవ్వరినీ అందుకు వినియోగించ వద్దన్నారు. గుర్తింపు కార్డులు ఉన్నవారినే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి, అనుమతించాలన్నారు. ఎన్నికల తదుపరి పలనాడు జిల్లాలో పలు హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని, ఈ జిల్లాలోని అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఓట్ల లెక్కింపు రోజు ఎటువంటి దుర్ఘటనలు తావు లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాటు, త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకు అనుసరిస్తున్న ప్రణాళిక బద్ధమైన చర్యలు, శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా చేస్తున్న బందో బస్తు ఏర్పాట్లను ఆయా నియోజక వర్గాల ఆర్వోలు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెంట్ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ కు వివరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, స్టేట్ పోలీస్ నోడల్ ఆఫీసర్, అడిషనల్ డీజీ ఎస్. బాగ్చీ , అదనపు సీఈఓఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుండి పాలొనగా, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఆర్వోలు / జిల్లా ఎన్నికల అధికారులు మరియు పోలీస్ కమిషనర్లు / ఎస్పీలు వారి నియోజకవర్గాల నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# ఇన్పుట్ సబ్సిడీ నిధుల గల్లంతు ఆరోపణలపై ఉన్నతాధికారుల విచారణ

● అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని హామీ

**పెడన,మే 29 (వార్తాప్రభ) :** రైతులకు సంబంధించి ఇన్పుట్ సబ్సిడీ నిధులు పంపిణీలో అక్రమాలు జరిగాయి అన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు బుధవారం నాడు విచారణ జరిపారు. గత నాలుగు రోజులుగా ఈ వ్యవహారం ఇక్కడ వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. మండలానికి సంబంధించి ఆరు కోట్ల 80 లక్షల రూపాయలు ఇనుపుట్ సబ్సిడీగా ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో 70 శాతం వరకు పంపిణీ జరిగిపోయింది. హెక్టారు కు 15వేలు రూపాయలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మనోహర్రావు అసిస్టెంట్ డైరెక్టర్ మణిధర్ లు విచారణ జరిపేందుకు స్థానిక మార్కెట్ యార్డ్ లోని వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చారు. బల్లిపర్రు సింగరాయపాలెం కట్లపల్లి ప్రాంతానికి చెందిన రైతులు నుంచి ఆరోపణలు వచ్చాయి. ఈ సందర్భంగా పలువురు రైతులను అధికారులు విచారించారు. అలాగే పలు రికార్డులను కూడా పరిశీలించారు. విచారణలో కొన్ని అవకతవకలు బహిర్గతమయ్యాయి. భూమి ఒకరిది అయితే బ్యాంకు ఎకౌంటు మరొకరిది గా నమోదు అవ్వడాన్ని అధికారులు గుర్తించారు. అలాగే ఒకే ఇంట్లో నలుగురికి ఒక్కొక్కరికి 34వేలు చొప్పున నిధులు జమ అవ్వడాన్ని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు మాట్లాడుతూ పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని అనంతరం అన్యాయానికి గురైన రైతులకు న్యాయం చేస్తామని కూడా చెప్పారు. గురువారం నాడు కూడా ఈ విచారణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తో పాటు పలువురు సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# "పోస్ట్ మాస్టర్ కు మూడు సంవత్సరాల జైలు శిక్ష"



**అడ్డగూడూర్: మే (వార్త ప్రభ )** అడ్డగూడూరు మండలం రేపాక గ్రామంలో 2018 వ సంవత్సరంలో శ్రీపతి బిక్షపతి S/O పిచ్చయ్య, వయసు: 49 సంవత్సరాలు పోస్టుమాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో 07.03.2018 న , ఉపాధి హామీ కూలీల డబ్బులు తన సొంతానికి వాడుకున్నాడని అతనిపైనహొ సి ఆర్ నెంబర్ . 16/2018 యూఎస్ 409,420 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. అట్టి కేసులో మంగళవారం నిందితుని పైన కోర్ట్ లో నేరం నిరూపణ అయినందున రామన్నపేట కోర్ట్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ చందన నిందితునికి 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసును ఇన్వెస్టిగేషన్ చేసిన సమయంలో సబ్ ఇన్స్పెక్టర్ శివ నాగ ప్రసాద్ , పివి అవినాష్, కోర్ట్ కానిస్టేబుల్ కే నరేష్, ఎస్సై డి నాగరాజు తెలిపారు.

# పేదప్రజల మరుగుదొడ్లు కూల్చడం అన్యాయం

## సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**దుండిగల్ మే 29 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుందిగల్ గ్రామం 5 వ వార్డులో గత 30 సంవత్సరాల క్రితం కట్టిన మరుగుదొడ్లు అధికారులు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో కూల్చడం అన్యాయమని బుధవారం సిపిఐ నాయకులు కూల్చిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ డ్రైనేజీ, రోడ్డు వేసినప్పుడు లేని ఇబ్బంది అధికారులు హడావిడిగా ఇరుకు రోడ్లని చెప్పి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేయ్యడం దారుణమని దీని వెనుకాల స్థానిక బి ఆర్ ఎస్ కౌన్సిలర్ ప్రోద్బలం ఉందని స్థానికులు చెపుదుతున్నారని అలా ఎలా కూల్చివేస్తారని అన్నారు. స్థలాని పరిశీలించిన అనంతరం వారు మునిసిపల్ కమిషనర్ ని కలిశారు. కమిషనర్ ను వివరణ కోరగా స్థానికులే మాట్లాడి కూల్చివేసుకున్నారని తమకు ఏ సంబంధం లేదు అనే విదంగా మాట్లాడారని తెలిపారు, సీపీఐ నాయకులు మాట్లాడుతూ... అదే వీధిలో ఇరుకుగా ఉన్న రోడ్ల పై మాత్రం ఉన్న నిర్మాణాలను కూల్చలేదని ప్రశ్నించారు. వెంటనే వారికి న్యాయం చెయ్యాలని లేకపోతే బాద్యుల పై చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సీపీఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, మునిసిపల్ అధ్యక్షుడు రాములు,సీపీఐ నాయకులు ప్రభాకర్,శాఖ కార్యదర్శి భిక్షపతి పాల్గొన్నారు.

# "కామ్రేడ్ చుక్క ముత్తయ్యకు ఘన నివాళులు"



**అడ్డగూడూర్ :మే 29 (వార్తప్రభ)**మండలకేంద్రంలో సిపిఐ టౌన్ కార్యదర్శి చుక్క ముత్తయ్య బుధవారం మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు చుక్క ముత్తయ్య పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి పూలవూలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్క ముత్తయ్య సిపిఐ పార్టీలో ప్రజానాట్యమండలి కళాజాతలో చేసిన సేవలు గుర్తు చేసారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, ఉప్పుల ముత్యాలు, మోత్కూర్ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ ,టౌన్ కార్యదర్శి మల్లేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, ఎఐవైఎఫ్ మోత్కూర్ మండలకార్యదర్శి శేఖర్ రెడ్డి, సిపిఐ మండల నాయకులు నాగిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్,పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్, బిజేపి నాయకులు నివాళులు అర్పించారు.

# పునాది దశలో పటిష్ఠమైన విద్యనందించాలి

## సమగ్ర శిక్షా ఎస్పీడీ బి. శ్రీనివాసరావు



**విజయవాడ, :మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పునాది దశలోనే 1, 2 తరగతుల విద్యార్థులకు చదవడం, రాయడం వంటి అంశాలు నేర్పించడంపై ఉపాధ్యాయులు దృష్టిసారించి వారికి పటిష్టమైన విద్యను అందించాలని సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ ప్రాంగణం ఎస్–జె ఎక్సలెన్సీ లో 60 రోజుల సర్టిఫికేట్ కోర్సు (జ్ఞాన ప్రకాష్) కంటెంట్ పై రిఫ్రెషర్ శిక్షణ జరిగింది. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణకు కేఆర్పీలకు, డీఆర్పీలు పాల్గొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించడమే కాకుండా, పిల్లల విద్యాభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్షా, ఎస్సీఈఆర్టీ, ప్రథమ్ సిబ్బంది పాల్గొన్నారు.



# అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## -శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 29 (వార్తాప్రభ)**:గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజాగుడా హరిజన బస్తి కి చెందిన దినాకర్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సి.ఎం.ఆర్.ఎఫ్- ఎల్.ఓ.సి) ద్వారా మంజూరైన 2,30,000/- రెండు లక్షల ముప్పై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సి.ఎం.ఆర్.ఎఫ్- ఎల్.ఓ.సి మంజూరి పత్రాలను బాధిత కుటుంబానికి కార్పొరేటర్లు రోజాదేవి రంగరావు,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయిన అని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజాగుడా హరిజన బస్తి కి చెందిన దినాకర్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ( సి.ఎం.ఆర్.ఎఫ్- అల్.ఓ.సి) ద్వారా మంజూరైన 2,30,000/- రెండు లక్షల ముప్పై వేల రూపాయలుగా మంజూరి అయినవి అని,అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్,హరినాథ్,శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇవ్వమంటే ఇవ్వకుండా ప్రైవేట్ యూనివర్సిటీకి ఎలా ఇస్తారు....?

## సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ మే 29 (వార్తాప్రభ)** : గాజులరామరం డివిజన్ సర్వే నెంబర్ 343 లో ఉన్న 5 ఎకరాల భూమిని కే ఎల్ యూనివర్సిటీ కి కేటాయిస్తున్నారని పత్రికల్లో రావడం చూసి సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయంలో స్థానిక ఎమ్ ఆర్ ఓ లేకపోవడంతో ఇన్వార్డులో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు మాట్లాడుతూ పేద ప్రజలు ఇండ్లు లేని వారికి 60 గజాల స్థలం ఇవ్వమంటే ప్రజల ను అరెస్టు చేయించే అధికారులు,కోట్లాది రూపాయల వ్యాపారం చేసే వారికి స్థలం కేటాయించడం దుర్మార్గమని అలాంటి నిర్ణయం తీసుకుంటే వెంటనే ఉపసంహరించుకోవాలని వినతిపత్రంలో తెలియజేశారు. ఒకవేళ అధికారులకు, ప్రభుత్వానికి,కబ్జాదారులకు డబ్బులు కావాలంటే ఇండ్లు లేనివారి దగ్గర వసూలు చేసి ఇస్తామని 60 గజాల స్థలం కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో మరోసారి భూపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, శ్రీనివాస్, రాములు, శాఖ నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.

# టైగర్ రిజర్వ్ ను పూర్తిగా ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు ప్రణాళిక రూపొందించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి




**హైదరాబాద్ : మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూలై నెలాఖరులోగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ను పూర్తిగా ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుదవారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అటవీ, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సీఎస్ సమావేశమై చర్చించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధం అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. కాగితపు సంచులు, గుడ్డ/జనపనార సంచులు, విస్తరాకులు మొదలైన పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడానికి అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో అదనపు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచారంతో పాటు పంచాయతీలలో, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలియజేశారు. టైగర్ రిజర్వ్ ఏరియాలో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం గురించి హైవే వెంట ఉన్న స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని నాలుగు ఆవాసాల్లో నివాసముంటున్న ప్రజలను తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. హరిత నిధి కింద ఉన్న నిధులను సంబందిత వార్షక సంవత్సరంలోనే వినియోగించుకోవాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మైసమ్మ దేవాలయంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ శాఖ అధికారులను సీఎస్ కోరారు.అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి వాణీ ప్రసాద్, పంచాతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్.యం. డోబ్రియాల్, సభ్య కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతి, కమిషనర్ ఎండోమెంట్స్ హనుమంత రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోండి.-ఎమ్మెల్యే గాంధీ.



**కూకట్ పల్లి,మే29 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీ,నవోదయ కాలనీలలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మరియు కాలనీ వాసులతో కలిసి కానీలలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీపర్యటించి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రచించాలని, కాలనీలలో నెలకొకన్న ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అదే విధంగా అవసరం ఉన్నచోట విభాగిణిలు ఏర్పాటు చేయాలని, రోడ్డు మల్లింపు చర్యలను తీసుకోవాలని, రోడ్డు దాటే వద్ద సూచిక బోర్డులు పెట్టాలని, వాహనాల రద్దీ వలన ఉదయం, సాయంత్రం రహదారులు నిత్యం రద్దీగా మారి కాలనీల వాసులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉందని పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు ట్రాఫిక్ వలన నరకయాతన అనుభవిస్తున్నారని, గంటల కొద్దీ రోడ్డు పైన ఉండలసి వస్తుందని అన్నారు. ట్రాఫిక్ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని, ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని, ప్రజలకు సాంత్వన చేకూరేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ ట్రాఫిక్ సిబ్బందికి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, సత్యనారాయణ, నవీన్, స్వరూప, లావణ్య మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల గెలుపునకు ఆ ఓటింగ్ విధానమే అడ్డు వస్తోందా ?



**అమరావతి మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీలో ఈసారి జరిగిన ఎన్నికల్లో అనేక ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. చట్ట సభలలో అడుగుపెడదామని ముగ్గురు కీలక నేతలు ఈసారి గట్టి ప్రయత్నం చేశారు. వారిలో ఇద్దరు గతంలో పోటీ చేసి ఓడారు. వారిది రెండవ ప్రయత్నం. అదే సమయంలో వైఎస్ షర్మిలకు ఈసారి ఏపీలో కడప లోక్ సభ నుంచి పోటీ చేయడం తొలి ప్రయత్నం.ఇక పవన్ కళ్యాణ్, నారా లోకేష్ రెండవ సారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే ఈ ముగ్గురూ ఈసారి గెలుస్తారా లేదా అన్న అంశం మాత్రం చర్చనీయాంశంగా ఉంది. వీరి మీద సోషల్ మీడియాలో వచ్చే వార్తలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే 2024 లో ఏపీలో జరిగిన ఎన్నికల్లో షర్మిల సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అయింది.అంతే కాదు కడపలో వైఎస్ రాజారెడ్డి కుటుంబం రెండుగా చీలడం ఈసారి ఎన్నికల్లోనే జరిగింది. షర్మిల సునీత జగన్ తో విభేదించి వేరుగా కాంగ్రెస్ తరపున రంగంలో నిలబడ్డారు. షర్మిల పోటీ చేస్తే సునీత ప్రచారం చేస్తూ మద్దతుగా నిలిచారు.ఇలా ఒక ప్రముఖ రాజకీయ కుటుంబం రెండుగా చీలిపోవడం ఈసారి అతి పెద్ద విషయంగానే మారింది. మామూలుగా అయితే వైఎస్సార్ ఉంటే ఎలాంటి సమస్యలు కుటుంబంలో వచ్చినా సర్దుబాటు చేసేవారు అని చెబుతారు.మరి వైఎస్సార్ వారసత్వాన్ని తీసుకుని వైఎస్సార్ కుటుంబంలో ఇబ్బందులు లేకుండా చూడాల్సిన వేళ ఆ సర్దుబాటు ఎందుకు చేయలేకపోయారు అన్నదే చర్చగా ఉంది. నిజానికి జగన్ అందరికీ కూర్చోబెట్టి సర్దుబాటు చేసి ఉంటే సెట్ అయ్యేది అని అంటున్నారు. అయితే జగన్ అలా చేయడానికి ఇష్టపడలేదని వైఎస్సార్ కుటుంబ సభ్యులే చర్చించుకుంటున్న పరిస్థితి ఉంది అంటున్నారు.ఇక ఇటీవల పోలింగ్ అనంతరం చేసిన ఒక సర్వేలో పులివెందులలో ఒక ఓటు జగన్ కి మరో వోటు షర్మిలకు వేశామని చెప్పారని వెల్లడి అయింది. అందులో ఎంత నిజం ఉందో తెలియదు. కానీ ఒక వేళ ఆ సర్వే కనుక నిజం అయితే మాత్రం షర్మిలకు విజయావకాశాలు కచ్చితంగా ఉంటాయని అంటున్నారు.అయితే ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ఆ మధ్య ఒక ప్రముఖ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జగన్ మాట్లాడుతూ తన చెల్లెలుకు కడప ఎంపీ సీటులో డిపాజిట్ వచ్చే అవకాశం లేదని తేల్చేశారు. అలాంటిది జరిగితే తనకు చాలా బాధగా ఉంటుందని కూడా జగన్ చెప్పుకొచ్చారు.కానీ జగన్ చెప్పిన దానికి భిన్నంగా షర్మిలకు మంచిగానే ఓట్లు పడతాయని సర్వే నివేదికలు చెబుతున్నాయి. అయితే ఓటింగ్ పాటర్న్ ఈసారి మారింది. దాని వల్ల ఇబ్బంది అయింది అని అంటున్నారు. 2019లో ఎన్నికల్లో చూస్తే మొదటి ఓటు ఎమ్మెల్యేకు రెండవ ఓటు ఎంపీకి వేశారు. ఈసారి మాత్రం ఆ పాటర్న్ మారింది. మొదట ఓటు ఎమ్మెల్యేకు రెండవ ఓటు ఎంపీగా మార్చారు.దాంతోనే ఇపుడు షర్మిలకు ఇబ్బంది అవుతుందా అన్న చర్చ సాగుతోంది. అదెలా అంటే ఈసారి మొదటి ఓటు జగన్ కి వేసిన వారు రెండవ ఓటు ఎంపీకి వేయాలనుకున్నా ఈ పాటర్న్ అర్థం కాకపోవడం వల్ల క్రాస్ ఓటింగ్ జరిగింది అని అంటున్నారు. దాంతో ఎవరికి ఏ ఓటు పడింది అన్నది పెద్ద ఎత్తున చర్చకు తావిస్తోంది. ఇక 2019 నాటి పాటర్న్ ఉండి ఉంటే షర్మిల కచ్చితంగా గెలిచేది అన్న మాట ఇపుడు వినిపిస్తోంది. ఇవన్నీ పక్కన పెడితే షర్మిల ఈసారి గెలవాలి అని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు అన్నది తెలుస్తోంది.మరో వైపు టీడీపీ వారు కూడా ఈసారి షర్మిల గెలిస్తే బాగుంటుంది అని అంటున్నారుట. దీంతో షర్మిల మీద బాగానే బెట్టింగులు నడుస్తున్నాయని అంటున్నారు. అయితే ఈ క్రాస్ ఓటింగ్ అన్నది వైసీపీ వైపు నుంచే కాకుండా టీడీపీ వైపు నుంచి కూడా జరిగింది అని అంటున్నారు. దాంతో షర్మిలకు రెండిందాలా రాజకీయ లాభం జరిగి అనూహ్యంగా గెలుస్తుందా అన్న చర్చ కూడా ఉంది. ఏది ఏమైనా కడపలో షర్మిల గెలిస్తే మాత్రం అది అత్యంత సంచలన పరిణామమే కాదు మొత్తం ఏపీ రాజకీయాలు సమూలంగా మారిపోతాయని కూడా చెప్పక తప్పదు అంటున్నారు.

# పిన్నెల్లి కేసులపై ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో ఏముంది?

**అమరావతి మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పోలింగ్ సందర్భంగా పోలింగ్ స్టేషన్ లోకి వెళ్లి.. ఈవీఎంను ధ్వంసం చేసిన ఉదంతం.. దీనికి సంబంధించిన వీడియో బయటకు రావటం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనపై నమోదు చేసిన కేసుతో పాటు.. పోలింగ్ సందర్భంగా ఏర్పడిన హింసకు సంబంధించి మరిన్ని కేసులు నమోదయ్యాయి. వీటిలో ఆయన్ను అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధం కాగా.. ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఆయన్ను జూన్ ఆరు వరకు అరెస్టు చేయొద్దని పేర్కొనటంతో పాటు షరతులతో కూడిన మధ్యంతర ఉత్తర్వుల్ని జారీ చేసింది. అరెస్టుతో పాటు తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు విస్పష్ట ఆదేశాలు ఇచ్చిన ఏపీ హైకోర్టు.. పల్నాడు ఎస్పీ కార్యాలయానికి మాత్రం ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల లోపు హాజరై.. సంతకం పెట్టాలని చెప్పింది. నరసరావుపేటను దాటి వెళ్లొద్దని.. ఆ ఊళ్లో ఎక్కడ ఉంటున్నారో పల్నాడు ఎస్పీకి తెలియజేయాలని స్పష్టం చేసింది. అంతేకాదు..ఆయన తన పాస్ పోర్టును అప్పగించాలని.. దేశం దాటి వెళ్లొద్దన్న ఆంక్షల్ని విధించింది. కోర్టు విధించిన షరతుల్ని ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవటానికి పోలీసులకు వెసులుబాటు కల్పించింది. పోలింగ్ సందర్భంగా పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేయటం.. అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై హత్యాయత్నం చేయటం.. తనను నిలదీసిన చెరుకూరి నాగశిరోమణి అనే మహిళను తీవ్ర పదజాలంతో దుర్భాషలాడటం.. పోలింగ్ తర్వాతి రోజు తన సోదరుడు.. అనుచరులతో కలిసి కారంపూడిలో చేపట్టిన కార్యక్రమాలు.. వీటిని అడ్డుకోబోయిన సీఐపై దాడి చేసి గాయపర్చిన ఘటనల్లో వివిధ సెక్షన్ల కింద మూడు కేసులు నమోదు చేయటం తెలిసిందే. ఈ కేసుల్లో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిన్నెల్లి.. ఆయనకు బెయిల్ ఇవ్వొద్దంటూ పోలీసుల తరఫు లాయర్లు వాదించారు. అయితే.. ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవాల్సి ఉంటుందని.. ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి తరఫు లాయర్లు వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో ఆయనకు జూన్ ఆరు వరకు రక్షణ కల్పిస్తూ.. హైకోర్టు మధ్యంతర ఆదేశాల్ని జారీ చేశారు. ఈ సందర్భంగా పలు షరతుల్ని విధించారు.



# ఎడిటోరియల్

## మెగా బ్రదర్ భారీ చాన్స్ కొట్టేస్తారా ?

ఏపీలో ఫలితాలు ఢిల్లీలో ఫలితాలు జూన్ 4న రాబోతున్నాయి. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది. ఢిల్లీలో కూడా అదే తీరు. అయితే ఎక్కడ ఎవరు గెలుస్తారు అన్న చర్చ ఉండనే ఉంది. ఏపీలో టీడీపీ కూటమికే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. దానికి బీజేపీ పెద్దలు కూడా ధృవీకరిస్తున్నారు. నిన్నటికి నిన్న కేంద్ర మంత్రి అమిత్ షా కూడా ఒక చానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఏపీలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని చెప్పేశారు. ఏకంగా 17 నుంచి ఆ పై దాకానే ఎంపీ సీట్లు కూటమి ఖాతాలో పడతాయని కూడా తెలియచేశారు. అమిత్ షా అంతటి వారు చెప్పడంతో కూటమిలో జోష్ మరింతగా పెరిగింది. ఇక కేంద్రంలో మూడవసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏపీ నుంచి కేంద్ర మంత్రులు అయ్యే చాన్స్ ఎవరికి ఉంటుంది అన్న చర్చ కూడా సాగుతోంది. బీజేపీ నుంచి దగ్గుబాటి పురంధేశ్వరి, మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పేర్లు కన్ ఫర్మ్ అంటున్నారు. అలాగే టీడీపీ నుంచి శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు మరొకరికి చాన్స్ ఇస్తారని అంటున్నారు. జనసేన నుంచి ఎవరికి అన్నదే ఇపుడు చర్చగా ఉంది. జనసేన నుంచి ఇద్దరు ఎంపీలు పోటీ చేస్తున్నారు. కాకినాడ నుంచి ఉదయ్ శ్రీనివాస్, మచిలీపట్నం నుంచి బాలశౌరిలు గెలిస్తే ఈ ఇద్దరిలో సీనియర్ అయిన బాలశౌరికే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. అయితే ఇక్కడే మెగా ట్విస్ట్ ఉంటుందని అంటున్నారు. ఏపీలో కూటమి కనుక అధికారంలోకి రాకపోతే పవన్ కళ్యాణ్ ని కేంద్రంలోకి తీసుకుని సహాయ మంత్రి పదవి ఇచ్చి ఆయన పాలిటిక్స్ కి కొత్త అర్థం చెప్పాలని బీజేపీ చూస్తోంది అని అంటున్నారు. అలా కాకుండా టీడీపీ కూటమి గెలిస్తే పవన్ ఏపీలోనే ఉంటారు. అపుడు మెగా బ్రదర్ నాగబాబుకు ఈ భారీ చాన్స్ ఉంటుదని అంటున్నారు. ఆయనకు రాజ్యసభ సీటు ఇచ్చి కేంద్ర మంత్రిని చేస్తారు అని అంటున్నారు. అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ చేయాలని చూసి చివరిలో విరమించుకున్న నాగబాబుకు రాజ్యసభ సీటుని టీడీపీ హామీ ఇచ్చి ఉంది. దీంతో ఆయనకే కేంద్ర మంత్రి పదవి అని అంటున్నారు. మొత్తానికి చూస్తే 2024 ఎన్నికలు మెగా ఫ్యామిలీలో రాజకీయ దశను మార్చే విధంగా భారీ ట్విస్టులు ఇస్తాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## ప్రతిభాన్వితం వసుంధర భరతనాట్య అరంగేట్రం




**విజయవాడ పశ్చిమ, మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ శాస్త్రీయ నాట్యాలలోహా భరత ముని పేరిట ఆవిర్భవించి ప్రసిద్ధి చెందిన దక్షిణాత్యా నాట్యం



భరతనాట్యం.హా ఆమె తల్లిదండ్రులు ఆనాట్యంపై వల్లభనేని శ్రీలక్ష్మి వసుంధర శ్రద్ధాభక్తులతో, అకుంఠిత దీక్షతో కృషి చేసి పూర్తిస్థాయిలో ప్రదర్శననిచ్చిన భరతనాట్యారంగేట్రం ఆహూతులను సమ్మోహితులను చేసింది. బుడిబుడి నడకలు వేస్తున్న సమయంలోనే పాటలకు గీతాలకు లయాత్మకంగా అడుగులు వేయడం తల్లితండ్రులు డాక్టర్ వల్లభనేని వంశీ, డాక్టర్ పంకజ శ్రీ లు గమనించి వసుంధరకు గత నాలుగు సంవత్సరాలుగా భరతనాట్యం నేర్పిస్తున్నారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బుధవారం సాయంత్రం వసుంధర భరతనాట్య అరంగేట్రం నయన మనోహరంగా సాగింది. వారసత్వంగా వస్తున్న నాట్య సంపదను పరిరక్షించుకుంటూ వస్తున్న కుటుంబాలలో భాగవతుల యజ్ఞనారాయణశర్మ కుటుంబం ఒకటి. వారి కుమారులు భాగవతుల వేంకటరామశర్మ, వారి కుమార్తె సౌమ్యల దగ్గర సుశిక్షణలో వసుంధర నాట్యాభ్యాసం చేస్తూ పూర్తిస్థాయిలో ప్రదర్శననిచ్చి అందరి ప్రశంసలందుకుంది. ఆంగికాభినయం ప్రధానంగా ఏకపాత్ర కేళికతో ఆవిర్భావం నుంచి వచ్చిన సంప్రదాయాన్ని పోషిస్తూ వసుంధర భరతనాట్యం అంశాలను భావ తాళ లయాత్మకంగా ప్రదర్శించి తన కృషిని ప్రకటితం చేసింది. వసుంధర నాట్య ప్రదర్శన నాట రాగంలో పుష్పాంజలితో ప్రారంభించి చతురస్ర నడకలో అలరింపు, తోడి రాగంలో జతిస్వరం,రాగ మాలికలో సరసిజాక్షులు శబ్దం, ధన్యాసిలో ఏ మగువ పద వర్ణం, మధ్యమావతి రాగంలో నగుమోము కీర్తన, కామవర్ధిని రాగంలో అష్టపది, అఠాణ రాగంలో థిల్లాన వంటి అంశాలతో ప్రదర్శించి ఆహూతులను సమ్మోహితులను చేసింది. భాగవతుల వేంకటరామశర్మ, భాగవతుల సౌమ్య లు నట్టువాంగం చేయగా గాత్ర సహకారం చిముదూరి సుధా శ్రీనివాస్ అందించార.వయోలిన్ తో పాలపర్తి ఆంజనేయులు, వీణతో కె శశిధర్, వేణువుతో ఎస్ కె బాబు, మృదంగంతో బి సురేష్ బాబు లు ఆమె నాట్యానికి నిండుదనాన్ని చేకూరుస్తూ సహకరించారు.

**గురు సత్కారం :** అదే వేదికపై వసుంధర తనకు భరతనాట్య శిక్షణ నిచ్చిన గురువులకు వేద ఘోష జరుగుతుండగా సంప్రదాయబద్ధంగాగురు పూజ చేసి ఘనంగా సత్కరించింది.

## అజ్మీర్ దర్గాలో సీఎం జగన్ విజయం కోసం వైసీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్ ప్రత్యేక ప్రార్థనలు

- దేశ సరి హద్దులు దాటి మరీ ప్రార్థనలు చేస్తున్న వైసీపీ నాయకులు,పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్



**విజయవాడ పశ్చిమ మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కులం మతం తేడా లేకుండా ప్రతి ఒక్కరు ప్రార్థించే హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ అజ్మీర్ (అజ్మీర్ లోని) షరీఫ్ దర్గాలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరోసారి గద్దెనెక్కి రాష్ట్రాన్ని సంక్షేమ పథకాల బాటలో నడిపించాలని అక్కడ ప్రార్థనలు చేశామన్నారు. అలాగే రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలవాలని,25 పార్లమెంట్ స్థానాలు గెలవాలని, ప్రార్థనలు నిర్వహించారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుండి తాను (ఆసిఫ్ ) గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ వైసీపీ అభ్యర్థి షేక్ ఆసిఫ్,ఆయన కుమారుడు షేక్ జావిద్, అల్లుడు అప్సర్, జిలాని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి షేక్ హసేన్ బాషా(భాషి), నరేంద్ర సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మంది వ్యక్తులుకు జైలు మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ పశ్చిమ మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపధ్యంలో బుధవారం 3వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 20 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఏడవ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ (రైల్వే కోర్ట్) లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.శర్మ ముగ్గురు వ్యక్తులకు ఒక్కొక్కరికి ఏడు రోజులపాటు జైలు శిక్ష,ఎనిమిది మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి మూడు రోజులపాటు జైలు శిక్ష మరియు మిగిలిన 9 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ శ్రీ పి.హెచ్.డి. రామకృష్ణ నగర ప్రజలను హెచ్చరించారు.

## సరిహద్దుదారుడు పొలం ఆక్రమించి చేపల చెరువు తవ్వకం



**కైకలూరు మే 29 (వార్తా ప్రభ)**పచ్చని పంట పొలాలను అనుమతులు లేకుండా అర్ధరాత్రి వేళల్లో అక్రమార్కులు చేపల చెరువులుగా మార్చేస్తున్నారు. ఇదంతా ఒక తంతైతే సరిహద్దు దారుడైన పంట పొలాన్ని ఆక్రమించి చేపల చెరువు తవ్విన వైనం ఏలూరు జిల్లా కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామంలో చోటుచేసుకుంది.ఫిర్యాదుదారురాలు నున్న వెంకటేశ్వరమ్మ తెలిపిన వివరాల మేరకు కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామంలో రీసర్వే నెం.239-1లో య0.33 సెంట్లు, తన కుమార్తెకు కలపి రీసర్వే నెం. 239-1రులో య0.73సెంట్లు మొత్తం య1.06సెంట్లు గల భూమిలో పంటలు పండించుకొని జీవనం సాగిస్తున్నామని సరిహద్దుదారుడు అయిన కరేటి మహేష్ తండ్రి కరేటి హరిగోపాల్ కలిపి వారి యొక్క భూమికి ఎటువంటి అనుమతులు లేకుండా చేపల చెరువుగా అర్ధరాత్రుల్లు త్రవ్వి తన యొక్క భూమిపై గట్టువేసి పొలాన్ని ఆక్రమించడంతో ఎందుకు వేశారని అడిగితే స్త్రీని అని చూడకుండా బండబూతులు తిట్టి నీ చేతనైన పనిచేసుకో అని దురుసుగా మాట్లాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా సరిహద్దుదారుడు తనకు తెలియపర్చకుండా కరేటి మహేష్, హరిగోపాల్ యొక్క భూములను దొంగచాటుగా రాత్రుల్లు త్రవ్విన చెరువుపై చర్యలు చేపట్టి, వెంకటేశ్వరమ్మ యొక్క భూమిలోనికి బారున వేసిన గట్టును తీసివేయించి, తన యొక్క భూమిని కాపాడాలని కోరారు. సదరు చెరువు త్రవ్వుటవలన తన యొక్క భూమిలోనికి ఊటనీరు వచ్చి పంటలు పండక చాలా ఇబ్బందులకు గురికావలసివస్తుందని తనతో పాటు 30 ఎకరాలు పంట పొలాలు నాశనం అవుతాయని,తన భూమిపై వేసిన మట్టిన తొలగించి, అనుమతులు లేకుండా సరిహద్దుదారుడునకు తెలియకుండా త్రవ్విన చెరువును పూడ్చివేసి తనకు న్యాయం చేయాలని కైకలూరు తాసిల్దార్, ఏలూరు ఆర్డిఓ, జిల్లా కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు నున్న వెంకటేశ్వరమ్మ తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేకుండా తవ్విన చెరువును నిలుపుదల చేసి, ఆక్రమణకు గురైన పంట పొలాన్ని బాధితులకు అప్పగించి వ్యవసాయాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## కొత్తపేట పోలీసుల ఆధ్వర్యంలో స్టేషన్ పరిధిలో రాజకీయ పార్టీల నాయకుల సమావేశం ఏర్పాటు

- కౌంటింగ్ రోజు నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు
- వెస్ట్ జోన్ ఏ సి పి మురళి కృష్ణా రెడ్డి హెచ్చరిక



**విజయవాడ పశ్చిమ మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రాజకీయ పార్టీ నాయకులతో కార్యకర్తలతో బుధవారం పోలీసులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోఏసీపీ మురళి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ...జూన్ 4వ తేదీన కౌంటింగ్ జరుగుతుంది .కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా అల్లరులు చేసిన, ర్యాలీ లు నిర్వహించిన, క్రాకర్స్ కాల్చిన కఠినమైన చర్యలు ఉంటాయన్నారు.జూన్ 6 వరకు కూడా ఎలక్షన్ కోడ్ అమలులో ఉంటుందని అభ్యర్థులు, బూత్ ఏజెంట్స్ మాత్రమే కౌంటింగ్ ప్రాంతాలకు అనుమతనికౌంటింగ్ సెంటర్ నుండి రెండు కిలోమీటర్లు వరకు రెడ్ జోన్ ఉంటుందని ఏ



సి పి గుర్తు చేశారు.ప్రజలు అందరు ప్రశాంతంగా ఇంటి వద్దనే ఉండి టీవీ లలో ఎన్నికల ఫలితాలు చుడండని సలహా ఇచ్చారు.అభ్యర్థుల మీద పందాలు కట్టిన కఠినమైన చర్యలు ఉంటాయన్నారు.ప్రజలందరూ ఎలక్షన్ రోజున ఎలాగ సపోర్ట్ చేసారో అలాగే కౌంటింగ్ రోజున కూడా సపోర్ట్ చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 7అసెంబ్లీ, 1పార్లమెంట్ స్థానాల కౌంటింగ్ ఇబ్రహీంపట్నం దగ్గర నోవా, నిమ్రా కాలేజీ లో జరుగుతుందనిజూన్ 3,4,5, మూడు రోజులు మద్యం షాపులు క్లోజ్ లో ఉంటాయనిమద్యం షాపుల్లో లూజ్ మద్యం ఇవ్వరాదు.ఆ మూడు రోజులు ఎవరైనా మద్యం అమ్మితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పెట్రోల్ బంక్ యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసాం లూజ్ పెట్రోల్ అమ్మరాదన్నారు.ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించం ఆ ప్రాంతాలలో పికెట్స్ ఎర్పాటు చేసామన్నారు.టీ షాపుల దగ్గర జనాలు గుంపులు గుంపులుగా ఉండకూడదనివిజయవాడ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ మరియు సెక్షన్ 30అమలులో ఉందన్నారు.ఈ కార్యక్రమం లో టూ టౌన్ సీఐ గణేష్, ఎస్ ఐ రామాచారి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఈవో - 1 పుష్పలతపై - డీఈవోకు ఉపాధ్యాయ సంఘాల నేతల ఫిర్యాదు

### పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఉపాధ్యాయుల నుంచి బలవంతంగా సంతకాలు సేకరించారని ఆరోపణ




**ఇబ్రహీంపట్నం, మే 29 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం ఎంఈవో - 1 సిహెచ్.పుష్పలతపై మరో ఆరోపణ వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాలు డీఈవో సుబ్బారావుకు బుధవారం మరో లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఎంఈవో పుష్పలత డీడీవో నిర్వహిస్తున్న ఐదు మండలాల్లో ఇన్ కం ట్యాక్స్ రిటర్న్స్ అంటూ అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఓ పత్రికలో కథనం ప్రచురితమైంది. దీనిపై నందిగామ డీవైఈవో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావుకు రిపోర్టు చేశారు. ఆయన ఆదేశాల మేరకు విచారణ కూడా జరిగింది. కాగా గుంటుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో పదో తరగతి సప్లిమెంట్ పరీక్షలు జరుగుతున్న కేంద్రానికి ఎంఈవో పుష్పలత వెళ్లి తాను ఎలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడలేదని తనకు అనుకూలంగా అక్కడ ఉపాధ్యాయులతో సంతకాలు సేకరించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. పదో తరగతి సప్లిమెంట్ పరీక్షా కేంద్రంలో ఎంఈవోకి డ్యూటీ లేకపోయినా అక్రమంగా ప్రవేశించి ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల నుంచి సంతకాలు సేకరించడం పై ఉపాధ్యాయ సంఘాలు తప్పుపడుతున్నాయి. ఇది నిబంధనలకు విరుద్ధమని వెంటనే ఎంఈవో - 1 పుష్పలతపై చర్యలు తీసుకోవాలని డీఈవో సుబ్బారావుకు ఉపాధ్యాయ సంఘాల నేతలు ఫిర్యాదు చేశారు.

## పరసా ఏడుకొండలను పరామర్శించిన కామినేని



**ముదినేపల్లి మే 29 (వార్తా ప్రభ)** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరసా ఏడుకొండలు ఇటీవల మే 7వ తేదిన సింగరాయిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. సమాచారం తెలుసుకున్న కైకలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ బుధవారం ముదినేపల్లి మండలం విశ్వనాద్రిపాలెం ఏడుకొండలు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.అనంతరం రోడ్డు ప్రమాదానికి గల కారణాలు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఏడుకొండలు ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పరామర్శించినవారిలో టిడిపి నాయకులు బొర్రా చలమయ్య,వీరమల్లు నరసింహారావు, కొడాలి వినోద్,బొర్రా శేషు, తదితరులు ఉన్నారు.

## అజ్మీర్ దర్గాలో సీఎం జగన్ విజయం కోసం షేక్ ఆసిఫ్ ప్రత్యేక ప్రార్థనలు




**విజయవాడ పశ్చిమ,మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కులం మతం తేడా లేకుండా ప్రతి ఒక్కరు ప్రార్థించే హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ అజ్మీర్ షరీఫ్ దర్గాలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అఖండ మెజారిటీతో గెలవాలని,25 పార్లమెంట్ స్థానాలు గెలవాలని,విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో ఆసిఫ్ గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆసిఫ్ కుమారుడు షేక్ జావిద్, అల్లుడు అప్సర్, జిలాని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి షేక్ హసేన్ బాషా(భాషి), నరేంద్ర సింగ్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ పై దాడి

### ముగ్గురిపై రౌడీషీట్లు

**ఇబ్రహీంపట్నం, మే 29 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఆర్టీసీ డ్రైవర్ పై అకారణంగా దాడికి పాల్పడిన ముగ్గురు నిందితులను ఇబ్రహీంపట్నం పోలీసులు బుధవారం అరెస్టు చేసి రౌడీషీట్లు ఓపెన్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం విజయవాడ వాంబే కాలనీకి చెందిన చుక్కాల శ్రీనివాసరావు గవర్నర్ పేట - 1 డిపోలో 2009 నుంచి ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. డ్యూటీలో భాగంగా ఈ నెల 28న సాయంత్రం 4 గంటలకు ఏపీ 29 జెడ్ 0148 నెంబర్ కార్గో బస్సులో వరంగల్ నుంచి మంగళగిరి బయలుదేరాడు. మార్గమధ్యలో ఇబ్రహీంపట్నం వద్దకు వచ్చేసరికి కారు, లారీ ఢీకొని ట్రాఫిక్ స్తంభించిపోయింది. కార్గో బస్సు కూడా ట్రాఫిక్ లో చిక్కుకుపోయింది. కొంత సమయం తర్వాత ట్రాఫిక్ ముందుకు కదులుతుంటే కార్గో బస్సు డ్రైవర్ సైడ్ ఇవ్వలేదని మోటార్ సైకిల్ పై వెళ్తున్న ముగ్గురు యువకులు డ్రైవర్ శ్రీనివాసరావుతో గొడవపడ్డారు. ఒకరినొకరు దుర్భాషలాడుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. బైక్ పై వెళ్తున్న ముగ్గురు బస్సును వెంబడించి రింగ్ సెంటర్ దాటిన తర్వాత కేరళ హొటల్ సెంటర్ లో బస్సుకు బైక్ ను అడ్డుగా నిలిపి బస్సును ఆపారు. అనంతరం బస్సు క్యాబిన్ లోకి ప్రవేశించిన ముగ్గురు డ్రైవర్ శ్రీనివాసరావుపై దాడికి పాల్పడ్డారు. బాధితుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ కేసులో సింగ్ నగర్ కు చెందిన పాకలపాటి సన్నీబాబు (27), కంచికచర్ల మండలం గండేపల్లికి చెందిన యాదల వెంకట బాబు (25), విజయవాడ మాచవరానికి చెందిన తోటపల్లి గోపి (27) అనే నిందితులను అరెస్టు చేసి రౌడీ షీట్లు ఓపెన్ చేశారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

## 2024-2025 విద్యా సంవత్సరం అన్ని విభాగాల్లో అడ్మిషన్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చెయ్యాలి

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డి కి వినతిపత్రం అందజేత




**విజయవాడ పశ్చిమ మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని సెట్స్ యొక్క ఫలితాలను విడుదల చేసి 2024 –2025 విద్యా సంవత్సరం అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేయవలసినదిగా కోరుతూ...ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రా రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా సెట్స్ అసిస్టెంట్ సెట్స్ అధికారిని శ్రీమతి మాధవి ని కూడా కలిసి త్వరగా సెట్స్ యొక్క ప్రక్రియను పూర్తి చేయాలని విద్యార్థులకు త్వరగా తరగతులు ప్రారంభించాలని కోరడమైనది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి సూళ్లురు యచంద్ర మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో పెండింగ్లో ఉన్నటువంటి అన్ని విద్యా దీవెన బకాయిలను మొత్తాన్ని పూర్తిగా విద్యార్థి తల్లుల ఖాతాల్లోకి జమ చేయవలసినదిగా డిమాండ్ చేశారు. అంతేకాకుండా డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియను ఇంజనీరింగ్ తో సంబంధం లేకుండా ముందుగానే ప్రారంభించి తరగతులు నిర్వహించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకట గోపి మరియు జాతీయ కార్యవర్గ సభ్యురాలు కుమారి హర్ష, పవన్, కొండలు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా దంపతులు



**విజయవాడ పశ్చిమ మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శ్రీ అమ్మవారి ఆలయమునకు సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా దంపతుల బుధవారం వచ్చారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన సేవలో పాల్గొన్నారు.అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి గారు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం వేద పాఠశాల షెడ్డ్ నిర్మాణ పనులు ప్రారంభం





**విజయవాడ పశ్చిమ మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోరంకి లో ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం విజయవాడ వారి స్మార్థ వేద పాఠశాల ప్రాంగాణంలో విద్యార్థుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణ పనులు బుధవారం ప్రారంభించారు. ( సుమారు రూ 8 లక్షలు అంచనా) ఈ షెడ్డ్ నిర్మించుటకు పోరంకి కు చెందిన చంద్రశేఖర్ అను దాత ముందుకు రాగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు వేదపాఠశాలకు విచ్చేసి, సదరు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహనాధికారి వారితో పాటుగా ఈ ఈ లింగం రమ , వేద పాఠశాల సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ద్వారా కొనసాగుతున్న ప్రేమవిందు

**రెడ్డిగూడెం మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : రెడ్డిగూడెం మండలం కేంద్రంలో గల ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిరుపేదలైన వారికి ప్రేమవిందు(అన్నదానం) కొనసాగుతుంది. ఇలాంటి కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడం ద్వారా ఎంతో సంతృప్తికరంగా ఉందని సంస్థ నిర్వాహకులు చాట్ల విజయకుమార్ తెలిపారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఈ ప్రేమవిందు తో పాటు విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ కొనసాగిస్తూనే ఉంటామని ఆయన తెలిపారు.



# ఉద్యోగం అక్కడ జీతం ఇక్కడ!!!

- ప్రధాన ఆయుధగారానికి గార్డు ల కొరత!!!
- వ్యక్తిగత సిబ్బంది గా యువ పోలీసులు!!!
- ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది ఎదుర్కొంటున్న సీనియర్ సిబ్బంది!!!






**మచిలీపట్నం మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శాంతిభద్రతలు పరిరక్షణ, సమస్యాత్మకమైన ప్రదేశాలలో బందోబస్తు, రాజకీయ నాయకుల వ్యక్తిగత రక్షణకు కీలక పాత్ర వహించే పోలీస్ శాఖలో ఆర్ముడు రిజర్వు పోలీసులు ప్రధాన పాత్ర వహిస్తారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం బుధవారం పోలీసు ప్రధాన కేంద్రమైన కృష్ణాజిల్లా లో ఆర్మ్డు రిజర్వ్ పోలీస్ పాత్ర కీలకంగా ఉంటుందని చెప్పుకోవచ్చు. జిల్లాలో సమస్యత్మకమైన ప్రదేశాలలో బందోబస్తులు, ఎన్నికల విధులు, పికిటింగులు నిర్వహిస్తూ ఉంటారు. జిల్లా విభజన అనంతరం మచిలీపట్నం ప్రధాన కేంద్రంగా ఉన్న ఎఆర్ రిజర్వ్ పోలీసు శాఖ తీవ్ర సిబ్బంది కొరతతో అధికారులను వెంటాడుతోంది.జిల్లాలో ఆర్మ్డు రిజర్వ్ పోలీసు ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంలో ఆయుధగారానికి గత మూడు సంవత్సరాల నుండి గార్డు లేకపోవడం పోలీస్ శాఖలలో చర్చనీయాంశం గా మారింది. జిల్లాకు ప్రధాన ఆయుధగారం భద్రత ప్రశ్నార్థకంగా మారిందా? అని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయుధగారం భద్రతకు సిబ్బంది లేకపోవడమే ప్రధాన కారణం అని తెలుస్తోంది..... జిల్లాల విభజన అనంతరం కృష్ణాజిల్లాలో ఉన్న ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది 48 మంది నీ ఎన్టీఆర్ జిల్లాకు 78 మంది నీ ఏలూరు జిల్లాకు పంపించారు. రెండు జిల్లాల నుండి 40 మంది సిబ్బంది జిల్లాకు తెచ్చుకున్నారు. ఆర్మ్డు రిజర్వ్ శాఖలో కొత్తగా ఉద్యోగం పొందిన యువకులను అంగరక్షకులుగా పంపిస్తూ వయోవృద్ధులను బందోబస్తులకు, గార్డు డ్యూటీలకు, ఎన్నికలకు విధులకు వినియోగిస్తున్నారు. మిగతా ఉద్యోగ బాధ్యతలను హోంగార్డులకు అప్పగిస్తున్నారు. హోంగార్డులను ప్రధాన విధులు లో వినియోగించుకుంటున్నారు. తక్కువ జీతంతో ఉద్యోగ విధులను నిర్వర్తిస్తున్న హోంగార్డులను ప్రధాన గార్డులుగా అధికారులు ఉపయోగించుకుంటున్నారు.జిల్లాలో ఆర్మ్డ రిజర్వ్ పోలీస్ శాఖలో సిబ్బంది కొరత స్పష్టంగా కనిపిస్తుంది. ఎన్నికల నియమావళి ప్రకారం శాసనసభ సభ్యులకు వ్యక్తిగత అంగరక్షకులుగా ఒక్కొక్కరికి ఇద్దరు నియమించవలసి ఉండగా జిల్లాలో ప్రసిద్ధి పొందిన ఇద్దరు శాసనసభ సభ్యులకు దాదాపు 45 మంది వ్యక్తిగత సిబ్బంది నియమించారు. జిల్లా లో ఏఆర్ సిబ్బంది మొత్తం 335 మంది ఉన్నారు.జిల్లాలో ఉన్న మిగతా శాసనసభ సభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు, ఎమ్మెల్సీలకు, జిల్లా పరిషత్ చైర్మన్ కు వివిధ రాజకీయ హోదాలున్న నాయకులకు సనానికి పైగా సిబ్బందిని అంగ రక్షణకులుగా నియమించారు. ఏ ఆర్ పోలీసులు సిబ్బంది కొరతతో ఉన్న ఇంత మంది వ్యక్తిగత అంగరక్షకులుగా నియమించటం ఏంటి అని ప్రజల్లో నెలకొనీ ఉన్న సందేహం. జిల్లా లో ఉన్న ఎమ్మెల్యేలకు, ఎంపీలకు,వివిధ హోదా రాజకీయ నాయకుల అంగరక్షనకు నియమించగా మిగతా సిబ్బంది పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఉన్న ఉన్నత అధికారులకు ఒక్కొక్కరికి ముగ్గురు లేక నలుగురు చొప్పున యువ ఏఆర్ కానిస్టేబుల్ లను వ్యక్తిగత సిబ్బంది గా నియమించుకుంటున్నారు. అధికారుల ఇంటి వద్ద వ్యక్తిగతంగా పనుల నిమిత్తం నాలుగు లేక ఐదుగురు ఏ ఆర్ కానిస్టేబుల్ లను వినియోగించుకుంటున్న వైనం. ఉన్నతాధికారుల సొంత వాహనాలకు డ్రైవర్ లుగా ఏ ఆర్ కానిస్టేబుల్ లను ఉపయోగించుకుంటున్నారు అని విమర్శలు కూడా లేకపోలేదు. యువ కానిస్టేబులను వ్యక్తిగత సిబ్బంది గా నియమించుకుంటున్న అధికారులు రిటైర్మెంట్ దగ్గరకు ఉన్న వారిని, ఆరోగ్య సమస్యలు ఉన్న ఏఆర్ కానిస్టేబులను ప్రధాన విధులు నిర్వర్తించవలసిందిగా అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. జిల్లా విభజనతో జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లిన ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ సిబ్బంది విధులు మాత్రం ఎన్టీఆర్ జిల్లా ,ఏలూరు జిల్లాలో నిర్వర్తిస్తున్నారు. జీతం మాత్రం కృష్ణాజిల్లా పోలీసు శాఖ చెల్లిస్తుంది. సొమ్ము ఒకచోట సోకు ఒక చోట అన్నట్టు ఉంది కృష్ణాజిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల పరిస్థితి.అలాగే ఆర్మ్డు రిజర్వ్ పోలీస్ శాఖ లో వాహనాలను నడపడానికి కొంతమంది ఏఆర్ పోలీసు సిబ్బంది నియమించుకున్నారు. వీరు వాహనాలు రిపేర్ సమయం లో సాధారణ విధులు నిర్వర్తించకుండా ఖాళీగా ఉంటూ నెలల తరబడి జీతం తీసుకుంటున్నారు. వీరు కనీసం యూనిఫాం ను కూడా ధరించారు.వీరు వాహనాలు మాత్రమే నడుపుతామంటూ భీష్మించి కూర్చుంటు సాధారణ విధులకు ససేమిరా అంటున్నారు. పక్కనే ఉన్న జిల్లాల్లో వాహనాలు రిపేర్ లో ఉన్న సమయంలో సాధారణ విధులను నిర్వర్తిస్తున్నారు...కృష్ణా జిల్లాలో దీనికి విరుద్ధంగా జరగటం పలు విమర్శలకు తావిస్తోంది.కృష్ణాజిల్లాలో ఉన్న ఏకైక ఎయిర్ పోర్ట్ గన్నవరం. ఈ ఎయిర్ పోర్ట్ కు అధికారులు తాకిడి ఎక్కువగా ఉండటం వల్ల అసలే ఏఆర్ సిబ్బంది కొరత తో ఉన్న ప్రధాన పోలీసు కార్యాలయం ప్రోటో కాల్ కు, ప్రొటెక్షన్ కు కొంత మంది సిబ్బందిని నియమించాల్సివస్తుంది.జిల్లా ఆదాయంకు సంబంధించిన కలెక్టరేట్ ట్రెజరీ భద్రతకు ఆర్మ్డు రిజర్వ్ పోలీసులను నియమించారు ఐతే సిబ్బంది కొరత కారణంతో రెండు వైపులు ఉన్న గాడ్స్ ను ఒకవైపు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఆర్మడు రిజర్వ్ పోలీసు శాఖలో 55 సంవత్సరాలు దాటిన సిబ్బందికి పోలీసు శాఖలో కొన్ని వెసులుబాటు ఇవ్వవలసి ఉండగా సిబ్బంది కొరతతో హెడ్ కానిస్టేబులు, ఏఎస్ఐలు గార్డులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వయోభారంతో రిటైర్మెంట్ దగ్గరగా ఉన్న పోలీస్ సిబ్బందితో ప్రధాన గార్డు విధులను నియమించడంపై పోలీస్ శాఖలో ఉన్న కొంతమంది అధికారుల వని తీరును వలువురు విమర్శిస్తున్నారు.ఇప్పటికైన కృష్ణా జిల్లా ఎస్పీ మహమ్మద్ నయుమ్ అస్మి స్పందించి పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఉన్న ఏఆర్ సిబ్బందిపై దృష్టి సారించి యువకులను ప్రధాన విధులు నిర్వర్తించే విధంగా వయోవృద్ధులు, ఆరోగ్యం సహకరించని ఏఆర్ సిబ్బందికి వెసులుబాటు కల్పించవలసిందిగా కొంత మంది సిబ్బంది కోరుకుంటున్నారు.

## పొరపాట్లు లేకుండా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు- జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పొరపాట్లకు అవకాశం లేకుండా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సక్రమంగా చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన కలెక్టరేట్లోని స్పందన సమావేశపు మందిరంలో ఎన్నికల అధికారులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియపై ఆచరణాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ కృష్ణా యూనివర్సిటీలో జూన్ 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని అనంతరం 7 నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లలో ఈవీఎంల ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ హాలు వద్ద ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, ఇందుకోసం 14 టేబుళ్ళు ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కో టేబుల్ కు 500 చొప్పున పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి టేబుల్ కు పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపున కౌంటింగ్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి షాహిద్ బాబు, శిక్షణ నోడల్ అధికారి మురళీ కిషోర్, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ బాబోయ్ ట్రాఫిక్.. అంటూ ప్లకార్డుల ప్రదర్శన




**నిజాంపేట్ మే 29 (వార్తాప్రభ) :** ట్రాపిక్ ఇక్కట్లతో నరకయాతన పడుతున్నాం అంటూ దుండిగల్ మున్సిపాలిటి మల్లంపేట్ గ్రామ చుట్టు ప్రక్కల కాలనీల వాసులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ రోడ్డ ఎక్కారు. బాచుపల్లి చౌరస్తా నుండి మల్లం పేట రింగ్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ లేక పోవడం తో రోజు ట్రాపిక్ స్థంభించి పోతుంది. గంటల తరబడి రోడ్డు పై నిలబడి ఉండాల్సి వస్తుందని, గ్రామంలో రోడ్డు గుంతలు పడి ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకున్న వారే కరువయ్యారని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇక్కడ ఎక్కువగా ఐటి ఎంప్లాయిస్ నివసిస్తున్నారు. వారు హైటెక్ సిటీకి వెళ్లడానికి ఇదే ప్రదాన రహదారి, తీవ్రమైన ట్రాపిక్ తో సమయానికి ఉద్యోగాలకు చేరుకోలేకపోతున్నామని ఎన్ని సార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవని అందుకే రోడ్డెక్కాల్సి వచ్చిందని వారు తెలిపారు. రోడ్డు పై కంకర పోసి మూడు నెలలవుతున్నా నిర్మాణం చేయడం లేదని దీంతో తీవ్రమైన దుమ్ము తో అనారోగ్యం పాలవుతున్నారు వర్షాకాలం లో సరైన డ్రైనేజి వ్యవస్థ లేక రోడ్డు పై వెల్తున్న వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి, కాబట్టి మా సమస్యలను తీర్చాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## అనధికార హోర్డింగ్ లను తీసేయండి

- ఏజెన్సీకీ ఇచ్చిన గడువు పూర్తయితే, స్ట్రక్చరల్ స్టెబిలిటీ లేని హోర్డింగ్ లను తీసేయండి
- నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**విజయవాడ పశ్చిమ మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలో ఉన్న మీటింగ్ హాల్ నందు టౌన్ ప్లానింగ్ సిబ్బంది మరియు ప్లానింగ్ సెక్రటరీస్ తోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ గత సమావేశంలో ప్లానింగ్ సెక్రటరీ లకి ఆదేశాల మేరకు 224 ఖాళీ హోర్డింగ్ ఫ్రేమ్లను తీసేసారని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ప్లానింగ్ సెక్రటరీలకు అనధికార హోర్డింగ్లను తీసేయాలని, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ కోసం నోటీస్ ఇచ్చి, పది రోజుల గడువు అయిపోయిన, ఇంకా స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ లేని ఏజెన్సీ హోల్డింగ్లను తీసేయాలని బిల్డింగ్ ఆఫీసర్లకు, సెక్రటరీలకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ జీవీ జీఎస్ వి ప్రసాద్, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్ చీరన్ రాయ్, బి వో లు, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు



## పటాన్ చెరువు లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా వీర్ల ప్రకాష్ రావు.




**పటాన్ చెరువు,మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : పటాన్ చెరువు మండల కేంద్రంలోని లైన్స్ క్లబ్ ఆఫ్ పటాన్ చెరువు 2024 ౹ 25 సంవత్సరముకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ప్రముఖ సిపిఐ రాష్ట్ర నాయకులు లయిన్ వీర్ల ప్రకాష్ రావు ఎన్నికైనారు. అదేవిధంగా సెక్రెటరీగా లయన్ కంకర శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శిగా లయిన్ మహమ్మద్ ఫహీం లు ఎన్నికగాక, నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించి, సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు లయిన్ జైపాల్, లయన్ బాశెట్టి అశోక్, జోనల్ చైర్మన్ లయన్ వెంకటేశ్వర్లు, రీజనల్ చైర్మన్ లయన్ ఈ.వి. రమణ, లన్ జనార్దన్ రెడ్డి, లయన్ డాక్టర్ సుబ్బారాయుడు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. లైన్స్ క్లబ్ ప్రతిష్ట ఇనుమడించే విధంగా సేవా కార్యక్రమాలను పటాన్ చెరువు లో నిర్వహించేందుకు నూతన కార్యవర్గం దృష్టి సారించంది.

## మారుతున్న పరిస్థితులను అనుగుణంగా బోధనా పద్ధతుల్లో మెరుగులు దిద్దుకోవాలి

కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగం ఆచార్యులు డాక్టర్ ఎమ్ బాబూరెడ్డి



**విజయవాడ పశ్చిమ మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అధ్యాపకులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ బోధనా పద్ధతులలో మెరుగులు దిద్దుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ ఎం బాబూరెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఐక్యూఏసీ విభాగం ఆధ్వర్యంలో 'తరగతి గదిలో సమగ్ర బోధనా పద్ధతులు' అంశంపై సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హజరైన డాక్టర్ ఎం బాబూరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా అన్ని రంగాల్లోనూ విప్లవాత్మకమైన మార్పులు, అభివృద్ధి చోటు చేసుకుంటుందన్నారు. ఆ క్రమంలో విద్యారంగంలోనూ మార్పులు అనివార్యమైన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో చక్కగా రాణించే దిశగా వారిని తీర్చిదిద్దాల్సిన అవసరముందన్నారు. ప్రధానంగా విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాల్లో ఉన్న అంశాలతో బోధన చేసినట్లయితే సమగ్రంగా ఉండదన్నారు. ఆయా రంగాల్లో వస్తున్న మార్పులు, అభివృద్ధి, అధ్యయనం వంటి అనేక అంశాలను విద్యార్థులకు తెలియజేసే దిశగా బోధనా పద్ధతుల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. ఆ దిశగా అధ్యాపకులు తమనుతాము తీర్చిదిద్దుకోవాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ ఉన్నత విద్యారంగంలో అనేక మార్పులను అధ్యాపకులు ఆహ్వానించాలన్నారు. మౌలికమైన అంశాలతో పాటుగా సమకాలీన పద్ధతులను జోడించుకొని అధ్యాపకులు తమ బోధనను కొనసాగించాలన్నారు. తద్వారా విద్యార్థులకు అత్యంత మేలు కలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జీ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ రామకృష్ణ, అధ్యాపకులు షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ లో చిల్ అవుతున్న పిల్లలు

## న్యూ మూన్ లైట్ గేమ్ గేమింగ్ జోన్ ను ఎమ్మెల్యే , కూనంనేని







**భద్రాద్రి కొత్తగూడెం మే 29(వార్తా ప్రభ)**పిల్లల నుంచి పెద్ద వాళ్ళ దాకా వీకెండ్ వచ్చింది అంటే గేమ్ జోన్స్ లో ఫుల్ బిజీగా ఉంటున్నారు. పిల్లలతో వచ్చి ఆనందంగా గడపడానికి అడ్డా మారిన గేమ్ జోన్స్ ఇప్పుడు మొట్టమొదటి సారి కొత్తగూడెం లో ప్రారంభం అయింది. సమ్మర్ లో పిల్లలకు హాలిడేస్ రావడంతో ఫుల్ గా ఫ్యామిలీ వచ్చి ఈ గేమ్ జోన్స్ లో ఎంజాయ్ చేయడానికి వీలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో చుంచుపల్లి మండలం సిఎంఆర్ షాపింగ్ మాల్ ఎదురుగా న్యూ మూన్ లైట్ రెస్టారెంట్ , ప్లే జోన్ ను ఏర్పాటు చేసారుసరికొత్త క్రీడా వినోదాన్ని పంచేందుకు సీఎంఆర్ షాపింగ్ మాల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన న్యూ మూన్ లైట్ గేమ్ గేమింగ్ జోన్ ను కొత్తగూడెం ఎమ్మెల్యే , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు ప్రారంభించారు. గేమ్స్ పీఎస్ గేమ్స్, వీఆర్ క్రికెట్, వీఆర్ గేమ్స్, బౌలింగ్ ఆలే, పార్టీ వేడుకలకు సంబంధించిన జోన్ లను ఇక్కడ ఏర్పాటుచేసి పిల్లలకు, యువతకు పూర్తి వినోదాన్ని అందించేలా దీనిని తీర్చిదిద్దారు.బుధవారం గేమింగ్ జోన్ ను ప్రారంభించిన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, ఆనందం రెట్టింపు చేసే ప్రాంతం ఇది. చిన్నారులకు, యువతను ఈ ప్రాంతం ఖచ్చితంగా కట్టి పడేస్తుంది. అని అన్నారు శరీరానికి, మెదడుకు పదును పెట్టేలా ఇక్కడ క్రీడా ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు అన్నారు నిర్వాహకుడు తూమికి సుమంత్ మాట్లాడుతూ, ఇక్కడ సరికొత్త గేమింగ్ ను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉంది. ఒక కొత్తదనాన్ని సృష్టించి అందుబాటులోకి తీసుకురావడం వెనుక ఎంతో కష్టం ఉంది. కుటుంబంతో కలిసి వచ్చి ఇక్కడ ఆనందంగా సమయం గడపవచ్చు. ఇక్కడ ఆటలు ప్రతి ఒక్కరిని ఖచ్చితంగా కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. పార్టీ జోన్లు, ఫుడ్ కోర్టులు, ఐస్ పార్లర్ లు ఇలా అన్నింటిని ఇక్కడ అందుబాటులో తీసుకొచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సిపిఐ పట్టణ పంచాయతీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నోరు విప్పని టీడీపీ నేతలు

**విజయవాడ, మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** : ఎన్నికలు ముగిసి రోజులు గడుస్తున్నాయి. ఫలితాలు కూడా త్వరలోనే రానున్నాయి. మరి ఫలితాలపై తెలుగు తమ్ముళ్ల మౌనం ఎందుకు? అధినేత నుంచి కింది స్థాయి నాయకుల వరకు నోరు మెదపకపోవడం వెనుక కారణం ఏంటి.? మౌనం గెలుపునకు అంగీకారమా.? లేక పార్టీ స్ట్రాటజీలో భాగమా.? అసలేం జరుగుతందో తెలియక పసుపు నేతలు డైలమాలో పడిపోయారట. తెలుగుదేశం పార్టీ కేడర్?లో ఇప్పుడు కొత్త టెన్షన్ మొదలైందట. పోలింగ్ జరిగి అప్పుడే రెండు వారాలు గడిచినా.. పార్టీ నేతల్లో ఒకప్పటి ఉత్సాహం కనబడటం లేదట. దీనికి కారణం ఏంటో తెలియక పసుపు పార్టీ కార్యకర్తలు తెగ మదన పడిపోతున్నారు. ఎన్నికలు జరిగిన నాటి నుంచి ఇప్పటి వరకూ ఫలితాల విషయంలో ఆ పార్టీ నేతలెవరూ స్పందించకపోవడం వెనుక అసలు కారణం ఏంటా అని ఆందోళనలో ఉన్నారట. పోలింగ్?కు ముందు వరకూ తామే అధికారంలోకి వస్తున్నామంటూ పార్టీ అధినేత చంద్రబాబుతో పాటు ఇతర నేతలు కూడా తెగ ఊదరగొట్టేవారు. ఎన్నికల ప్రచారంలో కూడా ఇంకేముంది అధికారంలోకి వచ్చేశాం అనే విధంగా మాట్లాడేవారు. అలాంటిది ఇన్ని రోజులుగా మౌనం వహించడం వెనుక వ్యూహమా లేక ఇంకేదైనా కారణం ఉందా అని చర్చించుకుంటున్నారు..గతంలో ఎన్నికలు జరిగిన రోజు లేదా ఆ మర్నాడు పార్టీ అధినేత చంద్రబాబు మీడియా ముందుకొచ్చేవారు. ఫలితాలు ఎలా వస్తాయనేది ఊహిస్తూ తమ గెలుపుపై కామెంట్స్ చేసేవారు. కానీ ఈసారి మాత్రం చంద్రబాబు చిన్నమాట కూడా మాట్లాడలేదు. ప్రధాని మోడీ నామినేషన్ సమయంలో వారణాసి వెళ్లినప్పుడు మాత్రమే ఓ ఇంగ్లీష్ చానల్?తో మాట్లాడారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే అధికారంలోకి వస్తుందని చెప్పారు. అది మినహా ఇంకెక్కడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఆ తర్వాత చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్లిపోయారు. ఇక నారా లోకేష్, అచ్చెన్నాయుడు లాంటి వారు కూడా గెలుపుపై ఎలాంటి ప్రకటనలు చేయలేదు. ఇక పార్టీలో ఉన్న ఇద్దరుముగ్గురు నేతలు మాత్రం రాష్ట్రంలో జరుగుతున్న రోజువారీ పరిణామాలపై ఈసీని లేదా డీజీపీని కలిసి ఫిర్యాదులు చేయడం మినహా ప్రభుత్వం ఏర్పాటుపై చిన్నమాట కూడా మాట్లాడటం లేదుఎన్నికల ఫలితాలపై అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు గెలుపుపై ధీమాగా ముందుకెళ్తున్నారు. గత ఎన్నికల కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు వస్తాయంటూ ఆ పార్టీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలు మరింత కాకపుట్టించాయి. ఓవైపు అధికార పార్టీ తమకున్న అంచనాలతో వేగంగా ముందుకెళ్తుంటే తమ పార్టీ నేతలు మౌనం ఎందుకు వహిస్తున్నారో తెలియక తెలుగు తమ్ముళ్లు టెన్షన్ పడిపోతున్నారట. అయితే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు మాత్రం స్థానిక పరిస్థితుల ఆధారంగా గెలుపోటములపై ఇప్పటికే కేడర్?కు కొన్ని సంకేతాలు ఇస్తున్నారట. అయితే తమ నేతల మౌనం గెలుపునకు కారణం అని చెబుతున్నారట. తినబోతూ రుచులెందుకని.. అధికారంలోకి వచ్చే సమయంలో అనవసర ప్రకటనలు ఎందుకులే అని మౌనంగా ఉన్నారట. తమకున్న నివేదికలు, సర్వేల ప్రకారం మంచి స్థానాలు వస్తున్నాయని ముఖ్య నేతలకు సమాచారం ఇస్తున్నారట. కానీ బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని కూడా చెబుతున్నారట. టీడీపీతో పాటు మిత్రపక్షంగా ఉన్న జనసేన,బీజేపీ నేతలు కూడా అసలు ఎన్నికలపై మాట మాత్రం మాట్లాడకపోవడం మరింత చర్చకు దారి తీస్తుంది. పార్టీ నేతల అంచనాలు ఎలా ఉన్నా.. కౌంటింగ్ సమయం దగ్గర పడుతుండటంపై మరింత ఆందోళన చెందుతున్నారట పసుపు పార్టీ కేడర్. అయితే పార్టీ పెద్దల మౌనం ఎలాంటి ఫలితాలకు దారి తీస్తుందోనని గుసగుసలాడుకుంటున్నారు కార్యకర్తలు.

# కపూర్వ తండాలోఎక్సైజ్ అధికారుల దౌర్జన్యం

- గిరిజన మహిళపై అనుచితంగా ప్రవర్తించిన ఎక్సైజ్ అధికారులు
- తొర్రూరు ఎక్సైజ్ అధికారుల ఆగడాలకు తాళలేక పురుగుల మందు తాగిన నునావత్ బీముడు
- ఎక్సైజ్ స్టేషన్ ముందు బాధిత బంధుమిత్రుల ధర్నా
- స్థానిక పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ అధికారులపై ఫిర్యాదు చేసిన బాధితులు










**తొర్రూర్ మే 29(వార్తా ప్రభ)**స్థానిక మండలం కొమ్మనపల్లి గ్రామం కపూర్వ తండాలో బుధవారం తొర్రూర్ ఎక్సైజ్ పోలీసులు గుడుంబా తనిఖీల పేరుతో తండాలో ప్రవేశించి నునావత్ బీముడు అనే వ్యక్తి పై దాడికి పాల్పడ్డారని, అతని భార్య మార్కి ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం ఎనిమిది గంటలకు తన భర్త పొలం పనులకు వెళ్లిన సమయంలో తన ఇంటికి ఇద్దరు ఎక్సైజ్ కానిస్టేబుల్స్ ను పంపించి, అనంతరం ఎక్సైజ్ అధికారులు అయినా ఎస్ఐ జీప్ కార్ లో తన సిబ్బందిని వెంటబెట్టుకొని ఆమె ఇంటికి వచ్చి, నీ భర్త ఎక్కడున్నాడు అంటూ నీ భర్త పై 9 సంవత్సరాల క్రితం కేసు ఉందని చెబుతూ, తనను 5000 రూపాయలు ఇవ్వాలని లేని ఎడల నీ భర్తను జైలుకు పంపుతానని బెదిరింపులకు లోను చేశారని మేము డబ్బులు ఇవ్వమని చెప్పడంతో అసభ్యకర పదజాలంతో మహిళా అని చూడకుండా ఎక్సైజ్ అధికారి మాట్లాడి, ఇంట్లో ఉన్న బీరువా తాళాలు ఇవ్వాలని జారీ చేయడంతో తన వెంట వచ్చిన ఇద్దరు ఎక్సైజ్ పోలీస్ కానిస్టేబుల్ నునావత్ మార్కి అనే మహిళ బ్లౌజుల చేయి పెట్టి తాళాలు గుంజుకొని తన బీరువాను, ఓపెన్ చేసి 20 వేల రూపాయలను తీసుకున్నారని ఆమె తెలిపారు. ఇలాంటి దౌర్జన్యానికి పాల్పడుతుంటే, తన భర్త ఇంటికి రావడం జరిగిందని, ఎందుకిలా నా కుటుంబం పై నా భార్యపై ఇలాంటి అనుచితంగా ప్రవర్తించారని నిలదీయగా ఎక్సైజ్ ఎస్సై తండావాసి అయిన నునావత్ బీముడి గల్లా పట్టుకుని 50,000 ఇస్తావా జైలుకు వెళ్తావా అంటూ బెదిరింపులకు లోను చేశారని నా దగ్గర అంత డబ్బు లేదని ఎంత ప్రాధేయపడ్డా వినకుండా, ఎక్సైజ్ అధికారుల వెంట తెచ్చిన ఐదు లీటర్ల క్యాన్లు ఉన్న గుడుంబాను, తన పక్కన పెట్టి నువ్వే గుడుంబా వ్యాపారం చేస్తున్నావు అంటూ ఫోటోలు తీసి బ్లాక్ మెయిల్ చేయడంతో భీముడు ప్రతిఘటించడంతో విచ్చలవిడిగా కొట్టడంతో వారి దెబ్బలకు తాళలేక పురుగుల మందు తాగాడని, అతని భార్య మార్కి తెలిపారు. తన భర్త పురుగుల మందు తాగడంతో లబోదిబోమని మొత్తుకోవడంతో తండావాసులంతా ఇంటి వద్దకు చేరుకునే లోగా ఎక్సైజ్ అధికారులు అక్కడ నుండి వెళ్లిపోయారని, భీముడి భార్య పోలీస్ ఫిర్యాదులో తెలిపారు. తన భర్తను హుటా హుటిన తండావాసులు తొర్రూర్ లో ఉన్న ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారని, అనంతరం బాధిత కుటుంబానికి చెందిన బంధుమిత్రులు ఎక్సైజ్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు తొర్రూర్ ఎక్సైజ్ అధికారుల దౌర్జన్యంపై చర్యలు తీసుకోవాలంటూ తొర్రూర్ పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ అధికారుల పై ఫిర్యాదు చేయడం జరిగిందని, భీముడి భార్య, తెలిపారు. బాధిత కుటుంబం చేసిన ధర్నాకు స్థానిక జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ తన సంఘీభావం ప్రకటించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయ విచారణ చేపట్టి ఎక్సైజ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పోలీసు వారి హెచ్చరికలు పెడచెవిన పెడితే చట్టప్రకారం చర్యలు తప్పవు

- వెస్ట్ జోన్ ఏ సి పి మురళి కృష్ణా రెడ్డి హెచ్చరిక




**విజయవాడ పశ్చిమ మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్, పోలీస్ కమీషనర్ పి హెచ్ డి రామకృష్ణ ఆదేశాల మేరకు విజయవాడ వెస్ట్ జోన్ డి సి పి టి.హరి కృష్ణ పర్యవేక్షణలో విజయవాడ వెస్ట్ డివిజన్ ఏ సి పి పి.మురళి కృష్ణ రెడ్డి, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.దుర్గా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీసు స్టేషన్ సెల్లారులో బుధవారం సాయంత్రం పలు వ్యాపారులు సమావేశం ఏర్పాటు చేశారు. జూన్ 4 తేదిన జరగబోవు జనరల్ ఎలక్షన్స్–2024 కౌంటింగ్ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏరియాలో ఉన్నటువంటి హొటల్స్, కళ్యాణ మండపములు మరియు టీ స్టాల్ ల యజమానులతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణ నందు ఈ మీటింగ్లో పాల్గొన్నారు. కౌంటింగ్ రోజున తీసుకోవలిసిన జాగ్రత్తలు మరియు చేయకూడని విషయాలు గురించి స్పష్టంగా తెలియచేయడమైనది. కౌంటింగ్ రోజున ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా ఉ ండుటుకుగానూ సహకరించావలిసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో విజయవాడ వెస్ట్ డివిజన్ పి.మురళి కృష్ణ రెడ్డి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.దుర్గా శేఖర్ రెడ్డి మరియు ఎస్ ఐ లు విరమ్మ శ్రీ సత్య, కె శారద సతీష్ మరియు స్టేషన్ సిబ్బంది ఫాల్గున్నారు.

# ఎన్ఎస్పీ కాలువపై అక్రమ నిర్మాణాల కూల్చివేత

## ఎన్ఎస్పీ కాలువను దర్జాగా కబ్జా చేసిన పరిశ్రమల యజమానులు



**ఇబ్రహీంపట్నం, మే 29 (వార్తా ప్రభ ప్రతినిధి)**:– కొండపల్లి పారిశ్రామికవాడలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్ఎస్పీ) సబ్ మైనర్ కాలువను కబ్జా చేసి అక్రమంగా నిర్మించిన పరిశ్రమల భవనాలు, షెడ్ లను ఎన్ఎస్పీ అధికారులు బుధవారం కూల్చివేతకు శ్రీకారం చుట్టారు. రెండు దశాబ్దాల క్రితం 35 మంది పరిశ్రమల యజమానులు ఎన్ఎస్పీ కాలువను దర్జాగా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేశారు. ఎన్ఎస్పీ కాలువ రూపురేఖలను కోల్పోయింది. దీనిపై కబ్జాదారులకు వ్యతిరేకంగా ఎన్ఎస్పీ అధికారులు లోకాయుక్తను ఆశ్రయించారు. చాలా సంవత్సరాలుగా కేసు లోకాయుక్త పరిధిలో ఉంది. నలుగురు పరిశ్రమల యజమానులు కోర్టును ఆశ్రయించడంతో ఆ నిర్మాణాలు కూల్చకుండా ఉండేందుకు స్టే విధించింది. కొద్దికాలం క్రితం మిగిలిన పరిశ్రమల అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిందిగా ఎన్ఎస్పీ అధికారులకు లోకాయుక్త ఆదేశాలు జారీ చేసింది. పలుమార్లు అధికారులు పరిశ్రమల యజమానులకు నోటీసులు జారీ చేసినా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో రంగంలోకి దిగిన ఎన్ఎస్పీ అధికారులు పొక్లెయిన్ తో అక్రమ నిర్మాణాల కూల్చివేతను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఎస్పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.గోపీనాథ్, మైలవరం డీఈఈ వి.ఎస్.ఆర్.ప్రభు, జి.కొండూరు ఏఈఈ పి.సుధారాణి, ఇబ్రహీంపట్నం రెవెన్యూ ఇన్ స్పెక్టర్ యు.గోపీ, ఏపీఐఐసీ అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# కేరళను తాకనున్న రుతుపవనాలు... తెలుగు రాష్ట్రాలకు ఎప్పుడంటే..?

**న్యూఢిల్లీ** ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఈ ఎండలకు తోడు కరెంటు కోతలు కూడా ఎక్కువగా ఉండటంతో ప్రజలు మగ్గేసిన మామిడిపండులా ముగ్గిపోతున్నారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 గంటల లోపు బయటకు వెళ్లాలంటే ఎన్నో సేఫ్టీ ప్రికాషన్స్ పాటిస్తూ వెళ్లాల్సిన పరిస్థితి. ఈ సమయంలో ఐఎండీ గుడ్ న్యూస్ తెలిపింది.అవును... ఎండలు మండిపోతున్న వేళ చల్లని కబురు చెప్పింది ఐఎండీ. ఇందులో భాగంగా రానున్న 24 గంటల్లో నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నాయని తెలిపింది. ఈ క్రమంలో... మే 30న రుతుపవనాలు కేరళను తాకనున్నాయని ఐఎండీ సీనియర్ సైంటిస్ట్ నరేశ్ కుమార్ తెలిపారు. అనంతరం నెమ్మదిగా నెమ్మదిగా ఉత్తరాది రాష్ట్రాలకి విస్తరిస్తాయన్నారు.ఇప్పటికే ఈశాన్య రాష్ట్రాల్లో రుతుపవనాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని తెలిపిన వాతావరణ శాఖ సీనియర్ సైంటిస్ట్ నరేశ్ కుమార్... దేశంలో వాతావరణ పరిస్థితులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... దేశంలో ప్రస్తుతం ఎండలు మండిపోవడానికి గల కారణాలను వివరించారు.ఈ ఏడాది దేశ రాజధాని ఢిల్లీలో అత్యధికంగా రికార్డు స్థాయిలో 50 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదైందని తెలిపిన ఆయన... ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు. పాకిస్తాన్ లోనూ 50 డిగ్రీల టెంపరేచ ర్ ఉండటంతో.. అటు నుంచి వీచే వేడిగాలుల ప్రభావంతో ఉత్తరాది రాష్ట్రాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వివరించారు.ఇక దక్షిణాది రాష్ట్రాలు, ప్రధానంగా తెలుగు రాష్ట్రాను ఈ రుతుపవనాలు ఎప్పుడు తాకనున్నాయనే విషయాన్ని వెల్లడించారు. ఇందులో భాగంగా... కేరళను తాకిన ఐదు రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకూ అవి విస్తరించనున్నాయని అన్నారు.

# దేశ చరిత్రలో సీఎం జగన్ ప్రభుత్వం నిలుస్తుంది : ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు

విజయవాడ పశ్చిమ ,**మే 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ఐదు సంవత్సరాల వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు దిగ్విజయంగా అమలు చేశామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయం బుధవారం ప్రకటన విడుదల చేసింది. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి నేటికి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల మత ప్రాంతాలకు అతీతంగా, మధ్యవర్తుల ప్రేమాయం లేకుండా డిబిటి ద్వారా నేరుగా లక్షల కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలలో జమ



చేశామన్నారు. పథకాలకు అర్హతలే ప్రామాణికంగా ఎటువంటి వివక్షకు తావు లేకుండా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పథకాలను అమలు చేసిందన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సామాన్యులకు సైతం ప్రభుత్వ పథకాలు నేరుగా ఇంటికే అందించామన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఏ చిన్న పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ సామాన్యులు ప్రదిక్షణాలు చేయవలసిన అగత్యం ఉండేదని, వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ అధికారులే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారికి కావాల్సిన పనులు పూర్తయ్యేలా సిఎం జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఏదో ఒక పథకమైనా అందేలా తమ పరిపాలన సాగిందన్నారు. దేశ చరిత్రలో.. ఒకేసారి రికార్డ్ స్థాయిలో ఒకటి పాయింట్ 34 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్ జగన్ ప్రభుత్వమేనని, ఆంధ్రప్రదేశ్ సీఎంగా వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఒకేసారి రాష్ట్రంలో 2,06,638 పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలు, 37,908 కాంట్రాక్టు ఉద్యోగాలు, 3,71,777 ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను మంజూరు చేశారని గుర్తు చేశారు. వాటి భర్తీకి చర్యలు చేపట్టి కేవలం నాలుగు నెలలునే నియమకాలు పూర్తి చేసి రికార్డు సృష్టించారన్నారు. ప్రస్తుతం అమలవుతున్న పథకాలు కొనసాగి.. పెద్దవాళ్ళకి అభివృద్ధి జరగాలంటే తిరిగి మరోసారి సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన రావాలన్నారు. ప్రజలు ఇప్పటికే వైఎస్ఆర్సీపీ అనుకూలంగా తీర్పు ఇచ్చారని, జూన్ 4వ తేదీన దాని ఫలితాలు వస్తాయన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన టిప్పర్ లారీ

## మల్కారం మూల మలుపులో రోడ్డు ప్రమాదం..



**జవహర్ నగర్,మే,29:(వార్తా ప్రభ )**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో బిల్ కలెక్టర్ గా పని చేస్తున్న జె రవి మరియు ఆఫీస్ సబార్డినేట్ ఎం నరేష్ ఇద్దరూ కలిసి తమ విధుల నిర్వహణలో కలెక్టర్ ఆఫీస్ వెళ్లి తిరిగి వస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదంకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే బిల్ కలెక్టర్ గా పని చేస్తున్న జె.రవి 41సం,ల వయసు, ఆఫీస్ సబార్డినేట్ ఎం.నరేష్ 33 సం,ల వయసు ఇద్దరూ విధుల నిర్వహణలో భాగంగా తెలంగాణ ఫార్మషన్ డే సందర్భంగా కలెక్టర్ ఆఫీస్ వెళ్లి తిరిగి వస్తుండగా టిప్పర్ నెంబర్ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో రవి తన యొక్క కుడి చేయి నీ కోల్పోయారు. నరేష్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. అక్కడ ఉన్న బాటసారులు వెంటనే గమనించి 108కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం శ్రీకర హాస్పటల్ కు తరలించారు.

# అరకు కాఫీకి ఇంటర్నేషనల్ బ్రాండ్...

**విజయనగరం,మే,29:(వార్తా ప్రభ )**: అంతర్జాతీయ మార్కెట్లో అత్యంత డిమాండ్ ఉన్న అరకు వ్యాలీ కాఫీకి ఆర్గానిక్ బ్రాండ్ మరింత క్రేజ్ తేనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు పండించే అరకు వ్యాలీ కాఫీ, మిరియాలకు సేంద్రియధ్రువపత్రం(ఆర్గానిక్ సర్టిఫికేషన్) లభించింది. కేంద్ర ప్రభుత్వ ఆదీనంలోని వ్యవసాయ, ఆహారోత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ(అపెడా) ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీంతో ఏపీ గిరిజన సహకారసంస్థ(జీసీసీ) నాలుగేళ్లుగా చేస్తున్న కృషి ఫలించింది. దీనివల్ల గిరిజన రైతులు పండించిన కాఫీ, మిరియాలకు అంతర్జాతీయ మార్కెట్లో మరింత మంచి ధరలు దక్కనున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిడివిజన్ పరిధిలోని గొందిపాకలు, లంబసింగి, కప్పాలు క్లస్టర్లలో 1,300 మంది గిరిజన రైతులు 2184.76 ఎకరాల్లో పండిస్తున్న కాఫీ, మిరియాలకు సేంద్రియ ధ్రువపత్రం సాధించడం కోసం నాలుగేళ్లుగా కృషిజరిగింది. తొలుత గొందిపాకలు గ్రామానికి చెందిన రైతులు సేంద్రియ సాగులో ముందున్నారు. గ్రామంలోని రైతులంతా కలసి గిరిజన గ్రామ స్వరాజ్య సంఘంగా ఏర్పడి సేంద్రియ సాగుకు శ్రీకారం చుట్టారు.ఎరువులు వేయకుండా సేంద్రియ పద్ధతుల్లోనే కాఫీ, అంతర పంటగా మిరియాలను పండిస్తున్నారు. గొందిపాకలుతో పాటు లంబసింగి, కప్పలు గ్రామాల్లో రైతులతోనూ సమావేశాలు నిర్వహించిన జీసీసీ సేంద్రియ సాగును ప్రోత్సహించింది. దీంతో మూడేళ్లుగా క్రమం తప్పుకుండా స్కోప్ సర్టిఫికెట్ వచ్చేలా జీసీసీ కృషి చేసింది. మూడేళ్లపాటు దీనిపై సునిశిత అధ్యయనం పూర్తికావడంతో నాల్గో ఏడాది సేంద్రియ సాగు ధ్రువపత్రం జారీకి అపెడా ఆమోదం తెలిపింది. దీంతో తొలి విడతులో చింతపల్లి మండలంలోని 2,184.76 ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్న దాదాపు 1,300 మంది గిరిజన రైతులకు సేంద్రియ ధ్రువపత్రాలు అందించనున్నారు.

# కౌంటింగ్ ఆంక్షలు కఠినతరం..!

● రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు




**కడప,మే 29 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని సజావుగా, పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించేందుకు.. శాంతి భద్రతల దృష్ట్యా ఆంక్షలను కఠినతరం చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఎంసీసీ అమలు, 144 సెక్షన్ పాటింపుపై జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టం అయిన ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని జూన్ 4వ తేదీన ఎంతో పటిష్టంగా పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్నిరకాల భద్రతా చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. కడప రిమ్స్ సమీపంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో.. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్లతో నిక్షిప్తమైన ఈవిఎంలను అత్యంత సురక్షితంగా భద్రపరచడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో మొత్తం 112 సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. పార్లమెంటు, ప్రతి అసెంబ్లీ సెగ్మెంటులకు 14 చొప్పున ఈవిఎం టేబుళ్లను అలాగే పోస్టల్ బ్యాలెట్ కు కూడా 14 టేబుళ్లను ఏర్పాటు చేయడమైనదన్నారు. ఇప్పటికే ఈ నెల 25న కౌంటింగ్ స్టాఫ్ కు మొదటి రాండమైజేషన్ పూర్తి చేసి కౌంటింగ్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. జూన్ 2న రెండవ రాండమైజేషన్, అలాగే 4వ తేదీ కౌంటింగ్ రోజున ఉదయం 5 గంటలకు 3వ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కౌంటింగ్ ప్రక్రియ అంతా కూడా ఎన్నికల సాధారణ/ కౌంటింగ్ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో జరుగుతుందన్నారు. పార్లమెంట్, అసెంబ్లీకి సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతుందని, అసెంబ్లీ స్థానాలకు మొదటగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు. అలాగే పార్లమెంట్ కు సంబంధించి మొదటగా ఈవిఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుందన్నారు. పొలిటికల్ పార్టీల తరపున కౌంటింగ్ ఏజెంట్ల పాసుల కోసం ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఎజెంట్స్ కోసం డిఆర్వో వద్ద, ఈవిఎం ఓట్ల లెక్కింపు ఏజెంట్ల కోసం ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్ద సంప్రదించాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 7 గంటల లోపు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రం/హాల్ లోకి అభ్యర్థి లేదా కౌంటింగ్ ఏజెంట్ ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సర్పంచ్, మేయర్, ఇతర కార్పోరేషన్ చైర్మన్ లు, ప్రభుత్వ సలహాదారులు, లోకల్ బాడీ మెంబర్లు, తదితర ప్రజాప్రతినిధులకు కుడా అనుమతి లేదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు.. లోపలికి వచ్చిన కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు బయటికి వెళ్ళడానికి అనుమతి లేదన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా 6వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రత్యేక నిఘాతో పాటు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు ఆంక్షలను కఠినతరం చేయడం జరుగుతుందన్నారు. గతంలో నేర నేపథ్యం ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులకు వారి ప్రవర్తనను అనుసరించి.. 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు ముందస్తు బైండోవర్ కేసులు, జిల్లా బహిష్కరణ, గృహ నిర్బంధం వంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులతో పాటు.. సంబందిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ "ధ్యానం"పై కాంగ్రెస్ అభ్యంతరం.. ఈసీకి ఫిర్యాదు..



**విజయవాడ, మే 29 (వార్తాప్రభ) :** దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు తుది దశకు చేరుకున్నాయి. మరో మూడు రోజుల్లో అంటే జూన్ 1న చివరిదైనా ఏడో విడత ఎన్నికలు జరగనున్నాయి. అయితే, మే 30, 31తేదీల్లో ప్రధాని నరేంద్రమోడీ కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్ దగ్గర ప్రధాని ధ్యానం చేయనున్నారు. రెండు రోజుల పాటు అక్కడే ఉండీ ధ్యానం చేయనున్నారు. అనంతరం జూన్ 1న ఆయన కన్యాకుమారి నుంచి ఢిల్లీ వస్తారు. 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు ముందు కూడా ప్రధాని ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రాన్ని దర్శించి, ప్రార్థనలు చేశారు. ఇదిలా ఉంటే, ప్రధాని మోడీ ధ్యానం- మౌన వ్రతం గురించి కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కాంగ్రెస్ ప్రతినిధి బృందం ఈ రోజు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిశారు. 48 గంటల పాటు మౌనంగా ఉన్న సమయంలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రచారం చేయడాన్ని ఎవరినీ అనుమతించకూడదని ఆయన అన్నారు. ఏ నాయకుడైనా "మౌన వ్రతం" పాటించినా, ఏదైనా, మౌనవ్రతంలో అది పరోక్ష ప్రచారం కాకూడదని చెప్పారు. మే 30న 7 గంటల నుంచి జూన్ 1 వరకు మౌనం పాటించడం కూడా ప్రచారమే అని, తనను తాను హెడ్‌లైన్స్‌లో ఉంచుకోవడానికి వేసిన ఎత్తుగడగా ఆయన సింఘ్వీ పేర్కొన్నారు. జూన్ 1 సాయంత్రం 24-48 గంటల తర్వాత ప్రధాని మౌన వ్రత్ ప్రారంభించాలని మేము ఎన్నికల సంఘాన్ని కోరామని చెప్పారు. ఒక వేళ ఆయన రేపే దీనిని ప్రారంభించాలనుకుంటే దానిని ప్రింట్ లేదా ఆడియో విజువల్ ద్వారా మీడియా ప్రసారం చేయకుండా నిషేధించాలని ఈసీని కోరారు. మరోవైపు ప్రధాని ధ్యానంపై బెంగాల్ సీఎం, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ కూడా ఫైర్ అయ్యారు. ఎవరైనా వెళ్లి ధ్యానం చేయవచ్చుని, ధ్యానం చేసేవారు ఎవరైనా కెమెరా తీసుకుంటారా..? అని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలకు 48 గంటల ముందు ధ్యానం పేరుతో ఆయన వెళ్లి ఏసీ గదిలో కూర్చుంటారని ఆమె ఆరోపించారు. కన్యాకుమారిలో ప్రధాని నరేంద్ర మోదీ ధ్యానం చేస్తున్న దృశ్యాలను టీవీలో ప్రసారం చేస్తే, అది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి)ని ఉల్లంఘించడమే అవుతుందని ఆరోపిస్తూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ అన్నారు.

## నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో నకిలీ వైద్యులపై కేసులు నమోదు..




**నల్గొండ,మే 29 (వార్తాప్రభ) :** సూర్యాపేట జిల్లాలో తెలంగాణ వైద్య మండలి సభ్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం, నకిలీ వైద్య వ్యవస్థ ద్వారా వైద్య పరంగా.. ఎటువంటి విద్యార్హత లేకుండా పేద ప్రజల అవసరాలను అవకాశంగా తీసుకొని నిలువు దోపిడీ చేస్తున్న వచ్చి రాని వైద్యం చేస్తున్న నకిలీ వైద్యులను గుర్తించి %చీవీజ% చట్టం ప్రకారం తెలంగాణ వైద్య మండలి అధికారులు కేసులు నమోదు చేశారు. ఎటువంటి విద్యార్హత లేకుండా ఎంబీబీఎస్ వైద్యుల స్థాయిలో ఆర్ఎంపీ, పీఎంపీ అని బోర్డు పెట్టుకొని స్థాయికి మించి, పరిధి దాటి వైద్యం చేస్తున్న 55 మంది నకిలీ వైద్యులపై %చీవీజ% చట్టం 34, 54 ప్రకారం కేసులు నమోదు చేయనున్నారు. వీరందరు ఎటువంటి విద్యార్హత లేకుండా విచ్చలవిడిగా ఆంటిబయోటిక్, స్టేరాయిడ్ ఇంజక్షన్, కొన్ని సెంటర్లలలో గర్భ విచ్చిత్తి టాబ్లెట్స్, ఆపరేషన్ థియేటర్స్, రహస్య గర్భ విచిత్తి సంబంధిత పరికారాలను గుర్తించారు. కాగా.. నకిలీ డాక్టర్లపై తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి చర్యలు చేపట్టింది. ఎలాంటి అర్హత లేకుండా చాలా మంది వైద్యులుగా చలామణి అవుతున్న క్రమంలో సీరియస్ యాక్షన్ తీసుకుంటుంది. ఇప్పటికే హైదరాబాద్ లో పలుచోట్ల నకిలీ క్లినిక్ లపై అధికారులు సోదాలు చేపట్టారు. తాజాగా.. నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో సోదాలు నిర్వహించారు.

## ఏపీలో గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి భారీగా పట్టుబడ్డ మద్యం, డ్రగ్స్, సొమ్ము





**విజయవాడ, మే 29 (వార్తాప్రభ) :** ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పట్టుబడ్డ సొమ్ము, మద్యం, మత్తు పదార్థాల వివరాలను ఏపీ పోలీసు శాఖ వెల్లడించింది. 2019 ఎన్నికలతో పోల్చితే 2024లో ఏపీలో భారీగా మద్యం, డ్రగ్స్ భారీగా పట్టుబడ్డట్లు తెలిపింది. ఈ మే-రకు బుధవారం ప్రెస్ నోట్ విడుదల చేసింది. ఒరిస్సా, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, పాండిచ్చేరి సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. 150 బోర్డర్ చెక్ పోస్ట్ ల్లో పోలీస్, సెబ్, వాణిజ్య పన్నుల శాఖ, రెవెన్యూ, రవాణా శాఖల సమన్వయంతో దాడులు నిర్వహించారు. 35 మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు, 15 తాత్కాలిక చెక్ పోస్ట్ లలో నిఘా ద్వారా వీటిని పట్టుకున్నట్టు వెల్లడించింది ఏపీ పోలీసు శాఖ. ఈ ఎన్నికల్లో మొత్తంగా 3466 వాహనాలు సీజ్ చేశారు. గత, ప్రస్తుత ఎన్నికల్లో జప్తు చేసుకున్న సొమ్ము, మద్యం, మాదకద్రవ్యాల వివరాలు కింది విధంగా ఉన్నాయి.

**నగదు సీజ్:** 2019 ఎన్నికలు - రూ.41.80 కోట్లు 2024 ఎన్నికలు - రూ.107.96 కోట్లు 7305 మంది అరెస్ట్

**మద్యం సీజ్:-** 2019 - రూ.8.97 కోట్ల విలువ మద్యం 2024 - రూ.58.70 కోట్ల విలువ మద్యం 61543 మంది అరెస్ట్

**డ్రగ్స్ సీజ్:-**2019 - రూ.5.04 కోట్లు విలువ డ్రగ్స్ సీజ్ 2024 - రూ. 35.61 కోట్ల విలువ డ్రగ్స్ సీజ్ 1730 మంది అరెస్ట్

**బంగారం వంటి వస్తువులు:-** 2019 - రూ.27.17 కోట్లు సీజ్ 2024 - రూ.123.62 కోట్లు సీజ్ 42 మంది అరెస్ట్

**ఉచితంగా పంపిణీ చేసే వస్తువులు:-** 2019 - రూ.10.63 కోట్లు సీజ్ 2024 -రూ. 16.98 కోట్లు విలువ సీజ్ 233 మంది అరెస్ట్

## "నవీన్ పట్నాయక్ ఆరోగ్యం క్షీణించడంలో కుట్ర".. ప్రధాని సంచలన వ్యాఖ్యలు..



**విజయవాడ, మే 29 (వార్తాప్రభ) :** ఒడిశా అసెంబ్లీతో పాటు అధిక పార్లమెంట్ స్థానాలు గెలవాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో బీజేపీ నేతలు బిజూ జనతాదళ్(బీజేడీ) చీఫ్, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ టార్గెట్‌గా విమర్శలు గుప్పిస్తోంది. ఇదిలా ఉంటే, ఈ రోజు ఒడిశాలోని బరిపాడలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. నవీన్ పట్నాయక్ ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించడం వెనుక కుట్ర ఉందని అన్నారు. తాము నవీన్ పట్నాయక్ మెడికల్ హిస్టరీపై విచారణ కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. "నవీన్ పట్నాయక్ ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించడం వెనుక కుట్ర దాగి ఉందా? ప్రస్తుతం ఆయన తరపున పట్నాయక్ ప్రభుత్వాన్ని నడుపుతున్న వ్యక్తులు అతని ఆరోగ్యం అకాస్మాత్తుగా క్షీణించడానికి కారణమా..?" అని ప్రధాని ప్రశ్నించారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత, నవీన్ పట్నాయక్ ఆరోగ్యం క్షీణించడానికి గత కారణాలు తెలుసుకునేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రధాని చెప్పారు. ప్రధానితో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, అస్సాం సీఎం హిమంత బిశ్వ సర్మ కూడా ఇదే విషయాన్ని హైలెట్ చేస్తున్నారు. తమిళనాడుకు చెందిన సీనియర్ బీజేపీ నేత వీకే పాండియన్ టార్గెట్‌గా విమర్శలు గుప్పిస్తున్నారు. బీజేపీకి ఓటేస్తే ఒడిశాకు చెందిన వ్యక్తినే సీఎం చేస్తామని, తమిళనాడు బాబునున కాదంటూ గత వారం అమిత్ షా అన్నారు.

## హత్యాయత్నం కేసులో టీటీడీ డిప్యూటీ ఈఈ శ్రీలక్ష్మి, మరో ముగ్గురి అరెస్ట్

**తిరుపతి,మే 29 (వార్తాప్రభ) :** హత్యాయత్నం కేసులో టీటీడీ డిప్యూటీ ఈఈ శ్రీలక్ష్మిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమెతోపాటు భర్త గిరీష్ చంద్రారెడ్డి, మరో ఇద్దరు అరెస్టు చేశారు అలిపిరి పోలీసులు. ఈనెల 25వ తేదీన తిరుపతి ఎన్జీవో కాలనీలో వెంకట శివారెడ్డి అనే వ్యక్తి పై హత్యాయత్నం జరిగింది. ప్రాణాపాయ స్థితిలో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివారెడ్డి పోలీసులకు ఏ వివరాలు చెప్పలేకపోయారు. దీంతో పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించారు. శివారెడ్డి నివాసం ఉండే ఆపార్ట్ మెంట్ ముందే బైక్ తో శివారెడ్డిని అడ్డగించి ఇద్దరు వ్యక్తులు దాడి చేసినట్లుగా గుర్తించారు. మొద్దు కత్తితో తలపై నరకడంతో శివారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. అయితే హత్యాయత్నం చేసిందెవరో సీసీ కెమెరా దృశ్యాల్లో స్పష్టంగా లేకపోవడంతో పోలీసులు శివారెడ్డితో శత్రుత్వం ఉన్నది ఎవరితోనే ఆరా తీశారు. వారి దర్యాప్తులో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. శివారెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిలో ఓ మహిళ, ఓ పురుషుడు ఉన్నట్లుగా గుర్తించారు. ఆరా తీస్తే.. వారిద్దరూ శివారెడ్డి ఫ్లాట్ ఎదురుగా నివాసం ఉండే శ్రీలక్ష్మి, ఆమె భర్త గిరీష్ చంద్రారెడ్డి అని తేలింది. ఎదురెదురు ఫ్లాట్లలో నివాసం ఉండటంతో అనేక విషయాలపై ఇరు కుటుంబాల మధ్య తరచూ వివాదాలు వస్తున్నాయి. శివారెడ్డి, శ్రీలక్ష్మి ఈ విషయంలో అనేక సార్లు గొడవ పడ్డారు.రెండు కుటంబాల వారు సమస్యల విషయంలో వెనక్కి తగ్గకుండా ఈగో సమస్యలకు పోవడంతో అవి అంతంకకూ పెరిగుతూ పోయాయి. చివరికి హత్యాయత్నానికి దారి తీసింది.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు

● జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు



**విజయవాడ,మే 29 (వార్తాప్రభ) :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు హెచ్చరించారు. గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టంపై మంగళవారం కలెక్టరేట్లో అధికారులతో సమీక్షించి మాట్లాడారు. ఈ చట్టంపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. వైద్యశాఖ అధికారులే కాకుండా కమిటీ సభ్యులు కూడా వారి పరిధిలో నిర్వహిస్తున్న అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేయాలని సూచించారు., జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో అవగాహన కార్యక్రమాలునిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించాలని ఆయన కోరారు. సమావేశంలో ఇటీవల విజయ-ంవాడ పట్టణ పరిధిలోని" పెర్టీకేర్" సహాయక పునరుత్పత్తి సాంకేతిక కేంద్రం సీజ్ చేసిన క్రమంలో తదుపరి చర్యలు కోసం చర్చించి సమావేశంలో చట్ట పరిధిలో తీసుకోవలసిన చర్యలు పై తీర్మానించారు. సమావేశంలో కమిటీ సభ్యులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి, డా.యం.సుహసిని, వాసవ్య మహిళా మండలి సభ్యులు రేష్మీ డి.పి.యం.ఓ డా.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ఆర్.ఎన్ భౌతికకాయానికి ఘనంగా అంత్యక్రియలు



**గుంటూరు,మే 29 (వార్తాప్రభ) :** అకాల మరణానికి గురైన రొంపిచర్ల నాగ కృష్ణ మాచార్యులు (ఆర్.ఎన్) భౌతికకాయానికి బుధవారం పెనుగుదురు పాడు లో బంధుమిత్ర కుటుంబ సభ్యుల అశ్రునయవాల మధ్య ఘనంగా అంత్యక్రియలు జరిగాయి. ఏపీయూడబ్ల్యూజె ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు. బి.ఎల్.నారాయణ, సీనియర్ జర్నలిస్టులు మేడూరి శ్రీనివాసమూర్తి, జహీర్,దిలీప్ రాజా, సీతారామయ్య, షణ్ముకేశ్వరరావు, బి.సి.సంఘ నేత కేశన శంకరరావు,వైఖానస సంఘ నేత నారాయణ వేణుగోపాల్ తదితరులు ఆర్.ఎప్ భౌతికకాయాన్ని ఫందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

## ఈ ఆకులని తింటే శరీరంలో కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్ తగ్గుతాయట..











కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే బాడీలో చాలా సమస్యలొస్తాయి. దీనిని కంట్రోల్ చేయడానికి కొన్ని ఆకులు హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.మన ప్రకృతిలో చాలా ఆకుకూరలు, మూలికలు ఉన్నాయి. ఇందులో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. కొన్ని ఆకులు ఎన్నో వ్యాధులకి పరిష్కారంగా వాడొచ్చు. ఎన్నో ఔషధగుణాల కారణంగా అనేక వ్యాధులకి ఉపశమనంగా వాడొచ్చు. అలాంటి ఆకులు గురించి తెలుసుకోండి.

**మెంతి కూర..** మెంతికూరని తినడానికి చేదుగా ఉంటుంది. కానీ, దీనిని తినడం వల్ల గుండెపోటుకి కారణమయ్యే కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. షుగర్‌ని కంట్రోల్ చేస్తుంది. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా మన వంటల్లో యాడ్ చేసుకోవాలి. ఈ సింపుల్ టిప్స్‌తో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోండి..

**బిర్యానీ ఆకు..** బిర్యానీ ఆకుల్లో కూడా ఎన్నో అద్భుత గుణాలున్నాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జీర్ణవ్యవస్థని మెరుగ్గా చేస్తుంది. కడుపునొప్పిని తగ్గిస్తుంది. మలబద్ధకం దూరమవుతుంది. అతిసారం నుండి ఉపశమనం ఉంటుంది. షుగర్ ఉన్నవారికి కూడా ఈ ఆకులు చాలా మంచివి.

**కొత్తిమీర..** మీ ఆహార రుచి, వాసనని పెంచడంలో కొత్తిమీర కూడా ముందుంటుంది. ఈ ఆకుల్లో విటమిన్స్ ఎ, సి, ఈలు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల దృష్టి సమస్యలు దూరమవుతాయి. ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. రక్తకణాలను సమర్థవంతంగా చేసి రక్తప్రవాహాన్ని పెంచుతుంది.

**కరివేపాకు..** రివేపాకులని వంటల్లో వాడతాం. దీని వల్ల వంటకి రుచి పెరుగుతుంది. దీని వల్ల గ్లూకోజ్ కూడా కంట్రోల్ అవుతుంది. ఈ ఆకుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. రక్తహీనతని నయం చేస్తుంది. హిమోగ్లోబిన్‌ని పెంచుతుంది. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తినడం మంచిది.

## పాలమీగడలో దీనిని కలిపి రాస్తే ముఖం చక్కగా మెరుస్తుంది..



ఇంట్లోనే లభించే కొన్ని పదార్థాలతో ముఖాన్ని అందంగా మార్చుకోవచ్చు. అందులో భాగంగా మీగడ రాస్తే ఏమేం లాభాలుంటాయో తెలుసుకోండి.ఎండాకాలంలో చర్మానికి ఎక్స్‌ట్రా కేర్ అవసరం. కానీ, చాలామంది పట్టించుకోరు. దీంతో మొటిమలు, మచ్చలు మొదలవుతాయి. అలాంటప్పుడు ఈ సమ-స్యని దూరం చేయడానికి ఇంట్లోని ఓ పదార్థం హెల్ప్ చేస్తుంది. అదే పాలమీగడ.

**పాలమీగడ..** పాలమీగడ అనేది చర్మానికి చాలా మంచిది. ఇందులోని పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కారణంగా చాలా మంది తమ చర్మాన్ని అందంగా మార్చుకునేందుకు పాలమీగడని వాడతారు. ఈ పాలమీగడలో ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. దీంతో చర్మం హైడ్రేటెడ్‌గా ఉంటుంది.

**ముఖాన్ని మెరిసేలా..** చర్మాన్ని మెరిపించేందుకు ఈ పాల మీగడని రెగ్యులర్‌గా ముఖానికి అప్లై చేయండి. దీని వల్ల స్కిన్ మెరుస్తుంది. ముఖంలో గ్లో కనిపిస్తుంది. దీని కారణంగా స్కిన్‌పై దురద, బర్నింగ్ వంటి సమస్యల్ని దూరం చేసుకోవచ్చు.

**డెడ్ స్కిన్ సెల్స్ దూరం చేయడానికి..** సూర్యుని హానికరమైన కిరణాల నుండి చర్మాన్ని కాపాడడంలో ఇది ఉపయోగపడతుంది. పాలమీగడలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మ మంటని తగ్గిస్తాయి. చర్మ సంబంధిత సమస్యల నుండి ఉపశమనాన్ని కలిగిస్తాయి. కావాలంటే పాలమీగడలో తేనె కలిపి ముఖానికి రాయొచ్చు. క్రీమ్‌ని చేతులకి అప్లై చేసి నెమ్మదిగా మసాజ్ చేస్తే డెడ్ స్కిన్ తొలగిపోతుంది.

**డీటాక్సీఫై..** ముఖానికి క్రీమ్ రాసి కొన్ని నిమిషాల పాటు మసాజ్ చేస్తే ముఖంపై పేరుకుపోయిన మురికి దూరమవుతుంది. ఇది చర్మాన్ని డీటాక్సీఫై చేయడంలో హెల్ప్ చేస్తుంది. ముఖానికి క్రీమ్ రాసే ముందుగా ముఖాన్ని చక్కగా కడుక్కోవాలి. ఆపై బాగా క్లీన్ చేసుకుని అరచేతిలో పాల మీగడ తీసి చేతులతో మసాజ్ చేయాలి. తర్వాత 10 నుంచి 15 నిమిషాల పాటు అలానే ఉంచండి. తర్వాత చల్లని నీటితో కడిగి ముఖాన్ని క్లీన్ చేసుకోండి.

# ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా పాలిసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ లో మార్పులు

● సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి ● జూన్ 7 నుండి 10 వరకు ఐచ్ఛికాల నమోదుకు అవకాశం ● జూన్ 13వ తేదీన సీట్ల కేటాయింపు, 14 నుండి తరగతులు ప్రారంభం



**అమరావతి,మే 29 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్, జూన్ మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు 144 సెక్షన్ విధింపు కారణంగా విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉండేలా పాలిసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియలో మార్పులు చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ కమీషనర్, సాంకేతిక విద్య, శిక్షణా మండలి ఛైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఇందుకు సంబంధించిన సవరణ నోటిఫికేషన్ ను బుధవారం విడుదల చేసారు. అమరావతి లోని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ కార్యాలయంలో పాలిసెట్ ప్రవేశాలకు సంబంధించి నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో విభిన్న అంశాలను చర్చించి, విద్యార్థులు, వారి తల్లి దండ్రుల నుండి వచ్చిన వినతుల మేరకు అవసరమైన తుది షెడ్యూలును ఖరారు చేసినట్లు నాగరాణి వివరిం చారు. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ ప్రవేశాలకు సంబంధి ంచిన ఫీజు చెల్లింపు , ధృవపత్రాల వెరిఫికేషన్ తదితరు ఆన్ లైన్ ప్రక్రియ తేదీలలో ఎటువంటి మార్పు లేదని, జూన్ 2వ తేదీ వరకు అవకాశం ఉంటుందన్నారు. 3వ తేదీన ఉన్న ధృవపత్రాల వెరిఫికేషన్ 6వ తేదీన నిర్వహిస్తామని, ప్రత్యేక క్యాటగిరి అభ్యర్థులకు సైతం ఇదే వర్తిస్తుందని పేర్కొన్నారు. జూన్ 7 నుండి 10 వరకు ఐచ్ఛికాల నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. జూన్ 11వ తేదీన ఐచ్ఛికాల మార్పుకు అవకాశం ఉంటుందన్నారు. జూన్ 13వ తేదీన సీట్ల కేటాయింపును పూర్తి చేస్తామని కమీషనర్ వివరించారు. జూన్ 14 నుండి 19వ తేదీ వరకు 6 రోజుల లోపు ప్రవేశాలు ఖరారు అయిన విద్యార్థులు అయా పాలిటెక్నిక్ లలో వ్యక్తిగతంగా, ఆన్ లైన్ విధానంలోనూ రిపోర్టు చేయవలసి ఉంటుందన్నారు. జూన్ 14వ తేదీ నుండే రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు ప్రారంభం అవుతాయని నాగరాణి పేర్కొన్నారు. ర్యాంకు కార్డులను వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చని, ప్రవేశాల కౌన్సిలింగ్ కు సిద్దంగా ఉండాలన్నారు. మొత్తం 1,42,035 మంది విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్షకు హాజరుకాగా, 87.61 శాతం మేర 1,24,430 మంది అర్హత పొందారు. బాలికలు 56,464 మంది పరీక్షకు హాజరుకాగా, 89.81 శాతం మంది, బాలురలో 85,561 మంది హాజరుకాగా 86.16 శాతం అర్హత గడించారు. సమావేశంలో సాంకేతిక విద్య శాఖ సంయిక్త సంచాలకులు వెలగా పద్మారావు, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి కార్యదర్శి రమణబాబు, చీప్ క్యాంప్ ఆఫీసర్ విజయకుమార్, ఉపసంచాలకులు విజయ బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వెనిగండ్ల రాము సౌజన్యంతో జగనన్న కాలనీలో తాగునీటి సరఫరా : స్థానికుల ధన్యవాదాలు





**గుడివాడ,మే 29 (వార్తాప్రభ) :** చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హాయాం కట్టించిన ఇల్లు జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎటువంటి మౌలిక వసతులు ముఖ్యంగా నీటి వసతి కలిగించకుండా ఎలక్షన్ హడావిడి కోసం హుటాహుటిన ఆ ఇళ్లన్నీ ప్రజలకు ఇవ్వడం జరిగిందని స్థానికులు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా తాగడానికి నీళ్లు లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతుంటే పట్టించుకునే నాధుడే లేడు.. కనీసం ఎమ్మెల్యే కొడాలి నాని అటువైపు చూడకుండా ప్రజల ఇబ్బందులు పట్టించు కోకుండా ఉంటుంటే అక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు మండి పడుతున్నారు. ఈ క్రమంలో మీరు తాగడానికి కూడా నీరు లేవని వేనిగండ్ల రాము దృష్టికి రావడం జరిగింది. వెంటనే స్పందించిన రాము మంచి మనసు త్రాగడానికి మంచి నీరు సొంత ట్యాంకుల ద్వారా సొంత ఖర్చుతో ప్రతి ఒక్కరికి ఇళ్లలో త్రాగునీటిని అందించడం జరుగుతుంద ఈ కార్యక్రమాన్ని అంతటికి వెనిగండ్ల రాము సహాకారం నిరంజన్ ప్రతి ఒక్క ఇంటికి మంచి నీటిని అందచేయడం జరుగుతుందన్నారు.

# ఎన్నికలల్లో కూటమి పార్టీల విజయం తథ్యం - కిసాన్ మోర్చా సభ్యులు వడ్డే



**గుడివాడ,మే 29 (వార్తాప్రభ) :** కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి, రాష్ట్రంలోని జగన్ ఆరాచక పాలనకు స్వస్తి చెప్పే విధంగా ప్రజలు తీర్పును జూన్ 4వ తేదీన వచ్చే ఎన్నికల ఫలితాలలో చూడడం జరుగుతుందని సంయుక్త కిసాన్ మోర్చ జాతీయ కో -ఆర్డినేటర్ కమిటీ సభ్యులు, రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు తెలిపారు. బుధవారం మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళ్ళుతూ తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యంతో కలసి స్థానిక గుడివాడ క్లబ్ సెంటర్లో అయన్ను కలసిన విలేకర్లతో అయన మాట్లాడుతూ త్వరలో వెలువడనున్న ఫలితాలలో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వనికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పును ఇవ్వడం జరిగిందన్నారు. గుడివాడ లో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అత్యధిక మెజార్టీతో గెలవడం జరుగుతుందన్నారు. తాను రచించిన పుస్తకం అవినీతి చక్రవర్తి నరేంద్ర మోడీ అనే పుస్తకాన్ని వచ్చే నెల 2వ తేదీన విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో పరకాల ప్రభాకర్‌చే పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా కొనకళ్ళ సీతయ్య పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ,మే 29 (వార్తాప్రభ) :** కొనకళ్ళ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కొనకళ్ళ సీతయ్య పుట్టినరోజు వేడుకలను పామర్రు వాసవీ వృద్ధ శరణాలయంలో వైశ్యనేతల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. మహిళలకు చీరెలు, పురుషులకు లుంగీలు, టవల్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య కళ్యాణ మందిర నిర్వహణ సంఘ అధ్యక్షులు పోకూరి మోహనరావు, వెంకన్నబాబు, చలువాది వెంకట మోహనరావు, ముప్పిడి రామ్మోహనరావు, సిహెచ్ ఉమాశంకర్, డి.వెంకటేశ్వరరావు, బొగ్గరపు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'విశ్వంభర' సెట్‌లో అజిత్ కుమార్.. చిరు స్పెషల్ పోస్ట్!

● 30 ఏళ్ల తరువాత మళ్ళీ ఇప్పుడు కలుసుకున్న ఇద్దరు స్టార్లు ● అజిత్ మొదటి సినిమా 'ప్రేమ పుస్తకం' మ్యూజిక్ ఆల్బం చిరు చేతులు మీదుగానే లాంచ్ ● ప్రస్తుతం అజిత్ నటిస్తున్న 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీ షూట్ హైదరాబాద్‌లోనే ● దీంతో 'విశ్వంభర' సెట్‌కి వచ్చి మెగాస్టార్‌ను కలిసిన అజిత్




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం 'విశ్వంభర' సెట్‌లో తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ సందడి చేశారు. ఈ సందర్భంగా చిరు ఇన్‌స్టా వేదికగా స్పెషల్ పోస్ట్ చేశారు. ఇక అజిత్ నటించిన మొదటి సినిమా 'ప్రేమ పుస్తకం' మ్యూజిక్ ఆల్బం చిరంజీవి చేతులు మీదుగానే లాంచ్ అయ్యింది. ఆ తరువాత చిరంజీవి, అజిత్ మళ్లీ కలుసుకోలేదు. 30 ఏళ్ల తరువాత మళ్ళీ ఇప్పుడు కలుసుకున్నారు. అలాగే అజిత్‌తో మాత్రమే కాదు.. ఆయన భార్య షాలినితో కూడా చిరంజీవికి ఒక బంధం ఉంది. చిరంజీవి నటించిన సూపర్ హిట్ మూవీ 'జగదేక వీరుడు అతిలోక సుందరి' సినిమాలో షాలిని, ఆమె సోదరి షామిలి చైల్డ్ ఆర్టిస్టులుగా నటించారు. ఇలా చిరుతో అజిత్ కుటుంబంకి ఒక ప్రత్యేక సంబంధం ఉంది. ప్రస్తుతం అజిత్ తెలుగు నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీ చేస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్‌లోనే జరుగుతోంది. ఇక ఈ మూవీ షూటింగ్ జరుగుతున్న పక్కనే చిరంజీవి 'విశ్వంభర' షూటింగ్ కూడా జరుగుతోంది. దీంతో అజిత్ కుమార్.. విశ్వంభర సెట్‌కి వచ్చి చిరును కలిశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిరంజీవి ప్రత్యేక పోస్ట్ చేశారు. ప్రేమ పుస్తకం ఆడియో లాంచ్ సందర్భం, జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమాలో నటించిన షాలిని గురించి మాట్లాడుకున్నట్లు చిరు తన పోస్టులో పేర్కొన్నారు. అలాగే అజిత్‌తో దిగిన ఫొటోలను కూడా మెగాస్టార్ షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# 'భారతీయుడు 2' నుంచి లవ్ మెలోడీ సాంగ్ రిలీజ్!




కమల్ హాసన్ .. శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం ' భారతీయుడు 2'. ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ అవుతుంది. జూన్ 1న చెన్నైలో సినీ ప్రముఖులు సమక్షంలో ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నారు. 1996లో కమల్ హాసన్, శంకర్ కాంబినేషన్ విడుదలై బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'భారతీయుడు' చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' రూపొందుతోంది. అభిమానులు, సినీప్రేక్షకులు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తోన్న ఈ మూవీ ప్రమోషన్స్ వేగం పుంజుకున్నాయి. అందులో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన 'ఇండియన్ 2' ఇంట్రో వీడియోతో పాటు రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'శౌర..' అనే పాటలకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం మేకర్స్ 'చెంగల్వ చేయందేనా..' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. అనిరుద్ రవిచందర్ సంగీత సారథ్యంలో రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను అబ్బి, శ్రుతికా సముద్రాల పాడారు. కమల్ హాసన్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# జయసుధగారికి వేయి క్షమాపణలు: రచయిత తోటపల్లి మధు

రచయిత తోటపల్లి మధు ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో, తన కెరియ ర్ కి సంబంధించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. తన సమకాలీకుల గురించి ఆయన రకరకాల అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దాసరి .. మురళీమోహన్ .. జయసుధ .. కోడి రామకృష్ణ .. ఇలా చాలామంది గురించి ఆయన మాట్లాడిన మాటలు, వాళ్ల అభిమానుల అసహనానికి కారణమైంది. అందుకు క్షమాపణ చెబుతూ ఆయన మరోసారి కెమెరా ముందుకు వచ్చారు. " మా ఇంట్లో ఒక్కొక్కరూ ఒక్కో హీరోను అభిమానిస్తారు. కానీ అందరూ కలిసి అభిమానించే హీరోయిన్ జయసుధ గారు. ఆమె నటించిన ఆరు సినిమాలకు నేను పనిచేశాను. ఒక్క మాటలో చెప్పాలంటే నేను జయసుధ గారికి వీరాభిమానిని మాత్రమే కాదు .. ఆమెకి భక్తుడిని. ఈ వేదిక ద్వారా ఆమెకి నేను వెయ్యిసార్లు క్షమాపణలు చెబుతున్నాను" అని అన్నారు. "ఇక కోడి రామకృష్ణగారు నా గురువుగారు .. నా స్క్రీన్ నేమ్ ఇంటిపేరుతో కలిపి పెట్టుకోమని చెప్పిందే ఆయన. ఆయనతో 20 సినిమాలకు కలిసి పనిచేశాను.

# గుడివాడ నుండి రాష్టం వరకు "ఫ్యాన్" ప్రభంజనం

● వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు ● ఓటమి భయంతో కూటమి పార్టీల నాయకులు కవ్వింపు చర్యలకు దిగుతున్నారు.. ● వైసిపి గెలుపు ఖాయం కావడంతో కౌంటింగ్ ఆపేందుకే.. ఉద్రిక్తతలు రెచ్చగొడుతు.. గొడవలు సృష్టిస్తున్నారు ● గెలవబోతున్న వైఎస్ఆర్సిపి శ్రేణులు సమన్వయం పాటించి.. శాంతిభద్రతలు పరిరక్షించాలి



**గుడివాడ,మే 29 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఓటమి భయంతో కూటమి పార్టీలు చేస్తున్న అలజడులను ఆయన ఖండించారు.ఎన్నికల పోలింగ్ సరళి మరియు సర్వేలు చూస్తే గుడివాడలో... రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమైందన్నారు. రాష్ట్రంలోని అత్యధిక స్థానాల్లో వైసిపి అభ్యర్థులు విజయకేతనం ఎగరవేయడం తథ్యమని హనుమంతరావు పేర్కొన్నారు. ఓటమిని జీర్ణించుకోలేని కూటమి పార్టీల నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను రెచ్చగొట్టేలా కవ్వింపు చర్యలకు దిగడం సరికాదని ఆయన అన్నారు. గెలిచే పార్టీ అయినా వైసీపీకు రాష్ట్రంలో శాంతిభద్రతలకు కాపాడే బాధ్యత ఉంటుందని... కూటమీ పార్టీల నాయకులు చేసే కవ్వింపు చర్యలకు వైసీపీ శ్రేణులు ఎవరు స్పందించవద్దని విజ్ఞప్తి చేశారు. 18 వ వార్డు వైసిపి ఇన్చార్జ్ అల్లం రామ్మోహన్ రావు ఇంటి వద్దకు వెళ్ళినా ఓ టీడీపీ చోటా నాయకుడు ఆయనను చంపేస్తానంటూ బెదిరింపులకు దిగడం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకు చెందిన వారందరిని చంపేస్తామంటూ ఉద్రిక్తతలు రెచ్చగొట్టడాన్ని హనుమంతరావు ఖండించారు. అలాగే గుడివాడలోని ఒక వ్యాపారస్తుడికి తెలుగుదేశం పార్టీ నాయకుడు ఫోన్ చేసి... ఎన్నికల్లో మాకు పార్టీ ఫండ్ ఇవ్వలేదు మా ప్రభుత్వం వ'చ్చిన తర్వాత నీ సంగతి తెలుస్తామంటూ బెదిరిస్తున్నాడని హనుమంతరావు తెలిపారు. వైసిపి గెలుపు ఖాయం కావడంతో ఉధృక్తతలు రెచ్చగొట్టి గొడవలు సృష్టించి కౌంటింగ్ ఆపించే కుట్రలను టిడిపి నాయకులు చేస్తున్నారన్నారు. పోలింగ్ ఏ విధంగా ప్రశాంతంగా జరిగిందో... కౌంటింగ్ కూడా ప్రశాంతంగా జరిగేలా వైసీపీ కార్యకర్తలు.. ప్రజలు సమన్వయం పాటించాలని హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వైసిపి కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన.... దౌర్జన్యానికి పాల్పడిన వెంటనే మా దృష్టికి తీసుకువస్తె చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హనుమంత రావు తెలిపారు. మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కర రావు, వైసిపి నాయకులు గుదే రవి, తంగిరాల మోహన్ దాస్, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు తులిమిల్లి యషయ్య మరియు కొలుసు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా కృష్ణాజిల్లా తృతీయ శ్రేణి శాఖా గ్రంథాలయం, గుడివాడ, రాజేంద్రనగర్ నందు బుధవారం చిన్నారులకు మ్యూజికల్ చైర్స్, కథలు, చదివించ నీతి కథలు చెప్పడం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రంథాలయ నిర్వాహుకరాలు పి. శాంతి ఒక ప్రకటనలో తెలియజేశారు.
-గుడివాడ,మే 29 (వార్తాప్రభ) :



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 36 అనుసరించి కాంట్రాక్టు డ్రైవర్లకు అందించవలసిన రూ.24వేల 500లు గుడివాడలో పనిచేస్తున్న డ్రైవర్లకు చెల్లించాలనీ కోరుతూ.. బుధవారం మున్సిపల్ కార్యాలయం, గుడివాడ లో కమీషనరు బాలసుబ్రహ్మణ్యంకు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల నాయకులు ధనాల సత్యనారాయణ, రజినీ లు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.
-గుడివాడ,మే 29 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188